


ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 20-09-2026 | సంపుటి - 31 | సంచిక - 118 | రూ : 4 | పేజీలు: 8

21 వేల రెండు పడక గదుల
ఇళ్లే నిర్మాణం పూర్తి

- నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక
- క్యూర్ పరిధిలో మరో 9 వేల మందికి ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి పొంగులేటి




హైదరాబాద్: క్యూర్ పరిధిలో 26 ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న 21 వేల రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నెలాఖరులోగా వాటికి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో శనివారం హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, హౌసింగ్, తరువాయి 2లో



ఆకర్షణీయ రంగుల్లో
యూనిఫాం ఇద్దాం
ఉన్నతాధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

2లో

1500 మెగావాట్లు..
50 లక్షల టన్నుల బొగ్గు
కేంద్రాన్ని అదనపు కేటాయింపులు కోరిన రాష్ట్రం



- ఎత్తిపోతల్లో సౌరవిద్యుత్తే వినియోగించాలని సూచన
- కరెంట్ సరఫరా మెరుగుకు డిస్కంల చర్యలు

హైదరాబాద్: దేశవ్యాప్తంగా, రాష్ట్రంలో కరెంట్ కొరత ఏర్పడటంతో... సరఫరాను మెరుగుపరిచేందుకు రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు పలు పరిష్కార మార్గాలపై కసరత్తు చేస్తున్నాయి. కేంద్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థల్లో ఏ రాష్ట్రానికీ కేటాయించకుండా ఉండే 'జాతీయ కోటా' నుంచి తెలంగాణకు అదనంగా 1,500 మెగావాట్లు కేటాయించాలని తాజాగా కేంద్ర విద్యుత్ శాఖను రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఇతర రాష్ట్రాల నుంచి కరెంట్ సరఫరా రవాణా ఛార్జీలను తరువాయి 2లో

నారా బ్రాహ్మణి చేతుల మీదుగా
WAPL ట్రోఫీ ఆవిష్కరణ

- డబ్ల్యూపీఎల్ ప్రారంభోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నారా బ్రహ్మణి
- మంగళగిరిలో అట్టహాసంగా ప్రారంభమైన తొలి విమెన్స్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్
- నాలుగు జట్లతో మంగళగిరి వేదికగా సెప్టెంబర్ 27 వరకు టోర్నీ
- మహిళా సాధికారతే లక్ష్యమన్న ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్



- ఈ లీగ్‌కు దిగ్గజ క్రికెటర్ మిథాలీ రాజ్ మార్గదర్శకత్వం

ఆంధ్రప్రదేశ్‌లో మహిళా క్రికెట్‌కు కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలోని యువ క్రీడాకారిణుల ప్రతిభను తరువాయి 2లో



ఆసియా క్రీడలు షురూ
భారత అథ్లెట్లకు మోదీ విషెస్

- జపాన్‌లోని ఐచీ-నగోయాలో 20వ ఆసియా క్రీడలు ఘనంగా ప్రారంభం
- భారత క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రారంభోత్సవంలో పతాకధారులుగా షూటర్ మను భాకర్, కబడ్డీ స్టార్ పవన్ సెహ్రావత్
- గత ప్రదర్శనను అధిగమించి మరిన్ని పతకాలు గెలవాలనే లక్ష్యంతో భారత్
- క్రికెట్, కబడ్డీ, హాకీలో టైటిళ్లను నిలబెట్టుకోవాలని చూస్తున్న టీమిండియా

ఆసియా ఖండంలోనే అతిపెద్ద క్రీడా సంబరం తరువాయి 2లో

గ్యాస్ సబ్సిడీకి
బయోమెట్రిక్ మస్ట్!

- వంటగ్యాస్ సబ్సిడీకి బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణ తప్పనిసరి
- 2026 అక్టోబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది
- బయోమెట్రిక్ పూర్తి చేయని వారికి మార్కెట్ ధరకే సిలిండర్ సరఫరా
- అక్రమాలను అరికట్టేందుకే ఈ నిర్ణయమన్న కేంద్ర ప్రభుత్వం
- ఇప్పటికే 90 శాతం మంది వినియోగదారులు బయోమెట్రిక్ పూర్తి చేశారు 2లో





విధ్వంసక శక్తిగా సైన్యం
కిమ్ ఆదేశం 2లో

- ఆయుధ కర్మాగారాలను సందర్శించిన కిమ్ జోంగ్ ఉన్
- అత్యంత విధ్వంసకర శక్తిగా ఆర్టిలరీ మారాలని ఆదేశం
- ఆయుధాలలో కృత్రిమ మేధ, ఆటోమేషన్ పెంచాలని సూచన
- ఇటీవల దక్షిణ కొరియా, అమెరికా, జపాన్ విన్యాసాలకు ప్రతిస్పందనగా క్షిపణి ప్రయోగాలు

భారత యువత సత్తాకు
స్టార్టప్‌లే నిదర్శనం

- 20వ రోజ్‌గార్ మేళాలో 51,000 మందికి పైగా నియామక పత్రాల పంపిణీ
- భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరణ
- చిన్న నగరాల్లోనూ స్టార్టప్‌లు వస్తుండటం శుభపరిణామం అన్న ప్రధాని
- రూ. లక్ష కోట్లతో ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ప్రారంభం
- కొత్తగా చేరిన ఉద్యోగులకు నిరంతర అభ్యాసంపై ప్రధాని మోదీ సూచన

2లో



యూఎస్ వర్సిటీలకు దెబ్బ
భారత విద్యార్థులకు వీసా టెన్షన్!

- సగానికి పైగా అమెరికా కాలేజీల్లో తగ్గిన విదేశీ విద్యార్థుల దరఖాస్తులు
- వీసా జాప్యం, తిరస్కరణలే ప్రధాన కారణాలు
- 63 శాతం యూనివర్సిటీ అధికారుల్లో ఇమ్మిగ్రేషన్‌పై ఆందోళన
- విదేశీ విద్యార్థులు తగ్గడంతో 73 శాతం సంస్థల ఆదాయంతో తగ్గుదల
- భారతీయ విద్యార్థులకు కీలకంగా మారిన వీసా



పరిస్థితులు

అమెరికాలో ఉన్నత విద్య చదవాలనుకునే విదేశీ విద్యార్థులకు పరిస్థితులు ఏమంత ఆశాజనకంగా కనిపించడం లేదు. 2026 విద్యా సంవత్సరానికి అమెరికాలోని సగానికి పైగా కాలేజీలు, యూనివర్సిటీలకు విదేశీ విద్యార్థుల నుంచి వచ్చే దరఖాస్తులు తగ్గినట్లు తాజా సర్వే వెల్లడించింది. వీసాల జారీ ఆలస్యం, వీసా తరువాయి 2లో

21 వేల రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పూర్తి

హైదరాబాద్: క్యూర్ పరిధిలో 26 ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న 21 వేల రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నెలాఖరులోగా వాటికి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో శనివారం హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, హౌసింగ్, వాటర్ వర్క్స్, విద్యుత్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష నిర్వహించారు. ''పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లకు ఈ నెల 30లోపు యుద్ధప్రాతిపదికన లక్కీడ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలి. ఈ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి. ఆన్‌లైన్ పోర్టల్‌లో లబ్ధిదారుల వివరాలను నమోదు చేయాలి. రెండు పడక గదుల ఇళ్ల ప్రాంతాలకు ఐదు నుంచి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న వారినే ఎంపిక చేయాలి. అక్కడ తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టిసారించాలి. వాటర్‌వర్క్స్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలి. అక్టోబరు నెలాఖరులోగా మౌలిక వసతుల కల్పన పూర్తిచేయాలి. రెండు పడక గదుల ఇళ్లలో ఉన్న అనర్హులను తొలగించాలి. ఆ ఇళ్లలో నివసించని వారికి ఫైనల్ నోటీసు ఇవ్వాలి. స్పందించని వారి ఇళ్లను రద్దు చేయాలి. వారి స్థానంలో అర్హులకు కేటాయించాలి. క్యూర్ పరిధిలో ఇంటి స్థలాలు ఉండి అర్హులైన దాదాపు 9 వేల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం. ఇన్‌ఛార్జి మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని లబ్ధిదారుల ఎంపిక చేసి మంజూరు పత్రాలను అందించాలి'' అని పొంగులేటి దిశానిర్దేశం చేశారు.

గ్యాస్ సబ్సిడీకి
బయోమెట్రిక్ మస్ట్!

దేశీయ వంటగ్యాస్ (ఎల్పీజీ) వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. రాయితీ ధరపై వంటగ్యాస్ సిలిండర్లను పొందేందుకు 2026 అక్టోబర్ 1 నాటికి బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణ (బీఏఏ) ప్రక్రియను పూర్తి చేయడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. అర్హులైన కుటుంబాలకు మాత్రమే సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చూడటంతో పాటు, గృహ అవసరాల సిలిండర్లు వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు అక్రమంగా మళ్లకుండా నిరోధించడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం వెల్లడించింది. ఆధార్‌తో బయోమెట్రిక్ అనుసంధానం చేయడం ద్వారా డూప్లికేట్, అనర్హమైన కనెక్షన్లను సులభంగా గుర్తించి తొలగించే అవకాశం ఉంటుందని పేర్కొంది. వినియోగదారులు వివిధ మార్గాల్లో ఈ బయోమెట్రిక్ ప్రక్రియను పూర్తి చేసే సౌలభ్యం ఉంది. సిలిండర్ డెలివరీ చేసే సమయంలో సిబ్బంది వద్ద ఉండే మొబైల్ యాప్ ద్వారా, లేదా నేరుగా సమీపంలోని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కార్యాలయాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. వీటితో పాటు సంబంధిత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల అధికారిక మొబైల్ యాప్‌ల (ఇండేన్‌కు ఇండియన్‌ఆయిల్ వన్, భారత్‌గ్యాస్‌కు హలోబీపీసీఎల్, హెచ్‌పీ గ్యాస్‌కు హెచ్‌పీ పే) ద్వారా కూడా వినియోగదారులు స్వయంగా ప్రామాణీకరణ చేసుకోవచ్చని ప్రభుత్వం సూచించింది. ఇప్పటికే బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేసిన వారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, నిర్దిష్ట గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయని పక్షంలో సబ్సిడీ వర్తించదు. అటువంటి వారు సిలిండర్‌ను మార్కెట్ ధరకే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 19 నాటికి దేశవ్యాప్తంగా దాదాపు 90 శాతం మంది, అంటే 27.43 కోట్ల మంది వినియోగదారులు ఇప్పటికే బయోమెట్రిక్ ప్రామాణీకరణను పూర్తి చేశారని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం 14.2 కిలోల వంటగ్యాస్ సిలిండర్‌పై సుమారు రూ. 210 వరకు రాయితీ లభిస్తోంది. కేవలం అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఈ ప్రయోజనం చేకూరేలా చూడటం ప్రభుత్వ ఆర్థిక సుస్థిరతకు

ఆసియా క్రీడలు షురూ
భారత అథ్లెట్లకు మోదీ విషెస్

ఆసియా ఖండంలోనే అతిపెద్ద క్రీడా సంబరం మొదలైంది. జపాన్‌లోని ఐచీ నగోయా నగరాలు వేదికగా 20వ ఆసియా క్రీడలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నగోయాలోని మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో జరిగిన అట్టహాస వేడుకలో జపాన్ చక్రవర్తి నరుహిటో ఈ క్రీడలను అధికారికంగా ప్రారంభించినట్లు ప్రకటించారు. రాబోయే రెండు వారాల పాటు వేలాది మంది క్రీడాకారులు పతకాల కోసం పోటీ పడనున్నారు. ఈ చారిత్రాత్మక ఈవెంట్ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, దేశ క్రీడా బృందానికి తన శుభాకాంక్షలు తెలిపారు. "ఐచీ నగోయాలో ఆసియా క్రీడలు ప్రారంభమవుతున్న వేళ, భారత బృందానికి నా శుభాకాంక్షలు. ప్రతి క్రీడాకారుడు అద్భుతమైన కృషి, అంకితభావం, దృఢ సంకల్పాన్ని ప్రదర్శించారు. వారిని చూసి భారతదేశం గర్విస్తోంది. వారు తమ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలి, బాగా ఆడాలి, ప్రకాశించాలి!" అని ప్రధాని 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. ప్రారంభోత్సవ వేడుక భారత్‌కు ఎంతో ప్రత్యేకంగా నిలిచింది. ఒలింపిక్ పతక విజేత, షూటర్ మను భాకర్, కబడ్డీ స్టార్ పవన్ సెహ్రావత్ భారత బృందానికి పతాకధారులుగా ముందుండి నడిపించారు. త్రివర్ణ పతాకాన్ని చేతబూని స్టేడియంలోకి అడుగుపెట్టిన వీరిపై దేశం భారీ అంచనాలు పెట్టుకుంది. 2023లో హాంగ్‌జౌలో జరిగిన గత ఆసియా క్రీడల్లో 28 స్వర్ణాలతో సహా మొత్తం 107 పతకాలు సాధించి భారత్ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. ఈసారి ఆ రికార్డును అధిగమించాలనే లక్ష్యంతో భారత బృందం బరిలోకి దిగుతోంది. ఆసియా క్రీడలకు జపాన్ ఆతిథ్యం ఇవ్వడం ఇది మూడోసారి. గతంలో 1958లో టోక్యోలో, 1994లో హిరోషిమాలో ఈ పోటీలు జరిగాయి. ఈసారి 45 దేశాలకు చెందిన క్రీడాకారులు 43 క్రీడాంశాల్లో తలపడనున్నారు. ఈ పోటీల్లో భారత్ పలు క్రీడల్లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. పురుషుల, మహిళల క్రికెట్, కబడ్డీ జట్లతో పాటు, పురుషుల హాకీ జట్టు కూడా తమ టైటిళ్లను నిలబెట్టుకోవాలని చూస్తోంది. బ్యాడ్మింటన్‌లో పీవీ సింధు, వెయిట్‌లిఫ్టింగ్‌లో మీరాబాయి చాను భారత ప్రచారానికి నాయకత్వం వహించనున్నారు. షూటింగ్‌లో మను భాకర్, రెజ్లింగ్‌లో అమన్ సెహ్రావత్, బాక్సింగ్‌లో లవ్లీనా బోర్గోహెన్ వంటి ప్రముఖులు పతకాలపై కన్నేశారు. అథ్లెటిక్స్‌లో 75 మందికి పైగా భారత క్రీడాకారులు బరిలో ఉన్నారు. గుల్వీర్ సింగ్, తేజస్విన్ శంకర్, జ్యోతి యర్రాజీ, పారుల్ చౌదరి వంటి అథ్లెట్లు తమ సత్తా చాటడానికి సిద్ధమయ్యారు. షాట్‌పుట్‌లో తజిందర్‌పాల్ సింగ్ తూర్ వరుసగా రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచి, ఈసారి కూడా ఫేవరెట్‌గా పోటీ పడుతున్నాడు.

భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఒకప్పుడు కేవలం పెద్ద నగరాలకే పరిమితమైన స్టార్టప్‌ల కథ ఇప్పుడు చిన్న పట్టణాలకు, నగరాలకు కూడా విస్తరించిందని ఆయన పేర్కొన్నారు. 20వ రోజ్‌గార్ మేళా సందర్భంగా శనివారం ఆయన వివిధ ప్రభుత్వ సంస్థలకు కొత్తగా ఎంపికైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల నుంచి 51,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "భారతదేశం నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలిచింది. గుర్తించబడిన స్టార్టప్‌లలో దాదాపు సగం టైర్ 2, టైర్ 3 నగరాల్లోనే ఉన్నాయి. ఇది భారతదేశ నూతన ఆర్థిక వ్యవస్థలో గ్రామాలు, పట్టణాలు, చిన్న నగరాల నుంచి వచ్చిన యువత కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని చూపిస్తోంది" అని వివరించారు. చిన్న పట్టణాలకు చెందిన యువత తమ సొంత ఆలోచనలతో కొత్త కంపెనీలను స్థాపిస్తూ, తమతో పాటు ఇతర యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలను వేగంగా విస్తరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ స్పష్టం చేశారు. "ఈ లక్ష్యంతోనే సుమారు రూ. 1 లక్ష కోట్లతో 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'ను ప్రారంభించాం.

ఆకర్షణీయ రంగుల్లో యూనిఫాం ఇద్దాం

హైదరాబాద్: రాష్ట్రంలోని పాఠశాలల విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఏకరూప దుస్తులు, ఇతర సామగ్రి పంపిణీపై సీఎం శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందని, రెండో జతను ఈ నెలాఖరులోగా అందజేస్తామని సీఎంకు అధికారులు వివరించారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోని హాస్టళ్ల విద్యార్థులకు నోటు పుస్తకాలు, ప్లేట్లు, గ్లాసులు, కార్పెట్లు, దుప్పట్లు, టవళ్ల పంపిణీ పూర్తయినట్లు అధికారులు వివరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరం(202728) పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాం, ఇతర సామగ్రిని విద్యార్థులకు అందేలా ఇప్పటి నుంచి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు సబ్యసాచి ఘోష్, బాల మాయాదేవి, అహ్మద్ నదీమ్, దివ్యాదేవరాజన్, నవీన్ నికోలస్, శ్రుతి ఓజా, సైదులు, సంతోష్, సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

1500 మెగావాట్లు... 50 లక్షల టన్నుల బొగ్గు

హైదరాబాద్: దేశవ్యాప్తంగా, రాష్ట్రంలో కరెంట్ కొరత ఏర్పడటంతో... సరఫరాను మెరుగుపరిచేందుకు రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు పలు పరిష్కార మార్గాలపై కసరత్తు చేస్తున్నాయి. కేంద్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థల్లో ఏ రాష్ట్రానికీ కేటాయించకుండా ఉండే 'జాతీయ కోటా' నుంచి తెలంగాణకు అదనంగా 1,500 మెగావాట్లు కేటాయించాలని తాజాగా కేంద్ర విద్యుత్ శాఖను రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఇతర రాష్ట్రాల నుంచి కరెంట్ సరఫరా రవాణా ఛార్జీలను సడలించాలని విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలోని థర్మల్ ప్లాంట్లలో ఉత్పత్తి పెంపునకు కోల్ ఇండియా గనుల నుంచి 50 లక్షల టన్నుల బొగ్గు కేటాయించాలని కేంద్ర బొగ్గుశాఖకు విన్నవించింది. ఇతర రాష్ట్రాల్లోని గనుల నుంచి రాష్ట్రానికి బొగ్గు రవాణాకు గూడ్సు రైళ్ల (రేక్)ను పెంచాలని రైల్వేశాఖను కోరింది.

జలవిద్యుదుత్పత్తి తగ్గిపోయి...

వర్షాలు లేక జలవిద్యుదుత్పత్తి గణనీయంగా పడిపోవడం రాష్ట్రంలో కరెంట్ కొరతకు దారితీసింది. గతేడాది ఇదే సమయంలో జలవిద్యుదుత్పత్తి 1,940 మెగావాట్లు ఉండగా... ఇప్పుడు 422 మెగావాట్లకు పరిమితమైందని జెన్‌కో తెలిపింది. మరోవైపు ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ వినియోగం పెరగడంతో ప్రజలకు సరఫరాపై ప్రభావం పడుతోంది. ఎత్తిపోతల పథకాల మోటార్లకు వినియోగించే కరెంట్ కొన్ని సమయాల్లో దాదాపు 1,600 మెగావాట్లకు చేరుతోంది. గతేడాది ఇదే సమయంలో ఈ మోటార్లకు వినియోగం 500 మెగావాట్లలోపే ఉండేది. ఈ నేపథ్యంలో ప్రతిరోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ సౌరవిద్యుదుత్పత్తి ఉన్న సమయంలోనే ఎత్తిపోతల మోటార్లను నడపాలని డిస్కంలు కోరాయి.

అన్ని రాష్ట్రాల్లో కొరత

తెలంగాణ చరిత్రలో అత్యధిక విద్యుత్ డిమాండ్ ఈ నెల 9న ఉదయం 10.41 గంటలకు 19,543 మెగావాట్లు నమోదైంది. 2025 సెప్టెంబరు 9న నమోదైన గరిష్ఠ డిమాండ్ 15,585 మెగావాట్లతో పోలిస్తే ఈ ఏడాది 4,000 మెగావాట్ల అదనపు భారం పెరిగింది. రాష్ట్రంలో 30.50 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు కరెంట్ వినియోగం వేసవి సీజన్ స్థాయిని మించిపోయింది. దేశవ్యాప్తంగానూ ఆగస్టులో విద్యుత్ వినియోగం 12.85 శాతం పెరగడంతో అన్ని రాష్ట్రాల్లో కొరత ఏర్పడింది. తాత్కాలిక అవసరాలకు ఇంధన ఎక్స్చేంజీలో కొనుగోలుకు అన్ని రాష్ట్రాల డిస్కంల నుంచి వచ్చే ప్రతిపాదనలు 61.7 శాతం పెరిగాయి. సగటు విద్యుత్ కొనుగోలు ధర 22 శాతం పెరిగింది.

పంపిణీ వ్యవస్థ సామర్థ్యం పెంపు

పాత ట్రాన్స్‌ఫార్మర్లపై విద్యుత్ లోడు తగ్గించడానికి గత 32 నెలల్లో కొత్తగా 71,011 పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ల (డీటీఆర్‌లు) ఏర్పాటుకు రూ.828.99 కోట్లు వెచ్చించినట్లు దక్షిణ డిస్కం తెలిపింది. తద్వారా ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్‌కు అనుసంధానమైన కనెక్షన్ల సంఖ్య తగ్గి, విద్యుత్ సరఫరా మెరుగైందని వివరించింది. పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లు, సబ్‌స్టేషన్ల ఏర్పాటు, సామర్థ్య పెంపు పనులను మరింత వేగవంతం చేయనున్నట్లు తెలిపింది. విద్యుత్ ఫిర్యాదులు లేదా అత్యవసర సేవల కోసం వినియోగదారులు టోల్‌ఫ్రీ నంబర్ 1912కు కాల్ చేయాలని డిస్కం సూచించింది.

యూఎస్ వర్సిటీలకు దెబ్బ.. భారత విద్యార్థులకు వీసా టెన్షన్!

అమెరికాలో ఉన్నత విద్య చదవాలనుకునే విదేశీ విద్యార్థులకు పరిస్థితులు ఏమంత ఆశాజనకంగా కనిపించడం లేదు. 2026 విద్యా సంవత్సరానికి అమెరికాలోని సగానికి పైగా కాలేజీలు, యూనివర్సిటీలకు విదేశీ విద్యార్థుల నుంచి వచ్చే దరఖాస్తులు తగ్గినట్లు తాజా సర్వే వెల్లడించింది. వీసాల జారీ ఆలస్యం, వీసా తిరస్కరణలు, కఠినమైన ఇమ్మిగ్రేషన్ నిబంధనలు ఇందుకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ఈ పరిణామాలతో ముఖ్యంగా భారత్, చైనా నుంచి అమెరికా వెళ్లాలనుకునే విద్యార్థుల్లో ఆందోళన పెరుగుతోంది.

అమెరికన్ కౌన్సిల్ ఆన్ ఎడ్యుకేషన్ (ఏసీఈ) 328 మంది ఉన్నత విద్యా సంస్థల సీనియర్ అధికారులతో ఈ సర్వే నిర్వహించింది. ఇందులో 63 శాతం మంది ఇమ్మిగ్రేషన్ ఆంక్షలు, వీసాల రద్దుపై తీవ్రంగా లేదా కొంతమేర ఆందోళన ఉన్నట్లు చెప్పారు. అంతేకాదు.. 36 శాతం మంది ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు తమ యూనివర్సిటీలు సిద్ధంగా లేవని తెలిపారు. అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య తగ్గడం అమెరికా యూనివర్సిటీల అడ్మిషన్లపైనే కాదు.. వాటి ఆర్థిక పరిస్థితిపైనా ప్రభావం చూపుతుంది. విదేశీ విద్యార్థులను చేర్చుకునే యూనివర్సిటీల అధ్యక్షుల్లో 73 శాతం మంది.. విద్యార్థుల సంఖ్య తగ్గడంతో తమ ఆదాయం కూడా తగ్గిందని తెలిపారు. దీని ప్రభావం ఇప్పటికే కొన్ని క్యాంపస్‌లలో కనిపిస్తోంది. 23 శాతం మంది అధికారులు పరిశోధనలు, విద్యార్థుల సహాయ కార్యక్రమాలకు కేటాయించే బడ్జెట్‌ను తగ్గించినట్లు చెప్పారు. 9 శాతం మంది కొన్ని కోర్సులను మూసివేయడం లేదా ఇతర కోర్సులతో విలీనం చేయాల్సి వచ్చిందన్నారు. మరో 11 శాతం మంది విద్యార్థులకు ఇచ్చే ఆర్థిక సాయం తగ్గినట్లు వెల్లడించారు. అమెరికా యూనివర్సిటీలో సీటు రావడం ఒక్కటే ఇప్పుడు సరిపోదు. అడ్మిషన్ వచ్చిన తర్వాత వీసా ఎప్పుడు వస్తుంది? ఇమ్మిగ్రేషన్ నిబంధనల్లో ఏమైనా మార్పులు వస్తాయా? అనే అంశాలు కూడా విద్యార్థులకు కీలకంగా మారాయి. వీసా ప్రక్రియ ఆలస్యమైతే, నిర్ణయించిన సమయానికి విద్యార్థులు అమెరికా వెళ్లి తరగతులకు హాజరుకావడం కష్టమవుతుంది. అదే సమయంలో వీసాలపై అనిశ్చితి కొనసాగితే యూనివర్సిటీలు కూడా విదేశీ విద్యార్థుల సంఖ్యను అంచనా వేయడం కష్టమవుతుంది. ఇప్పటికే అమెరికా యూనివర్సిటీల్లో దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం ప్రధాన ఆందోళనగా మారింది. ఈ నేపథ్యంలో విదేశీ విద్యార్థుల దరఖాస్తులు, అడ్మిషన్లు తగ్గడం అక్కడి విద్యా సంస్థలకు మరో సవాలుగా మారుతోంది.

నారా బ్రాహ్మణి చేతుల మీదుగా WAPL ట్రోఫీ ఆవిష్కరణ

ఆంధ్రప్రదేశ్‌లో మహిళా క్రికెట్‌కు కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలోని యువ క్రీడాకారిణుల ప్రతిభను వెలుగులోకి తెచ్చి, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూఏపీఎల్) తొలి సీజన్ శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. మంగళగిరిలోని ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ వేడుకకు హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి ముఖ్య అతిథిగా విచ్చేసి, టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, ఈ లీగ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న మిథాలీ రాజ్‌తో కలిసి ఆమె ట్రోఫీని ఆవిష్కరించారు. అంతకుముందు, స్టేడియం ప్రాంగణానికి చేరుకున్న నారా బ్రాహ్మణికి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఏసీఏ కార్యదర్శి, రాజ్యసభ ఎంపీ సానా సతీశ్ బాబు ఘనస్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసిన బ్రాహ్మణి, మిథాలీ రాజ్‌తో కలిసి డబ్ల్యూఏపీఎల్ ట్రోఫీని ఆవిష్కరించి క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ, మహిళల కోసం ప్రత్యేకంగా ఇలాంటి ఒక ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది రాష్ట్రంలోని యువ మహిళా క్రికెటర్లు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఒక అద్భుతమైన వేదిక అని అభివర్ణించారు. సరైన అవకాశం లభిస్తే మహిళలు ఏ రంగంలోనైనా అద్భుతాలు సృష్టిస్తారని, ఈ లీగ్‌లో రాణించే క్రీడాకారిణులు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా (రోల్ మోడల్స్‌గా) నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళగిరి వేదికగా ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఏసీఏ అధ్యక్షుడు కేశినేని నాని, కార్యదర్శి సానా సతీశ్ బాబు, ఇతర నిర్వాహకులకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు.

విధ్వంసక శక్తిగా సైన్యం కిమ్ ఆదేశం

ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తమ దేశ సైనిక సామర్థ్యాన్ని మరింత పెంచే దిశగా కీలక ఆదేశాలు జారీ చేశారు. తమ ఫిరంగి దళాలు (ఆర్టిలరీ) అత్యంత కేంద్రీకృత, విధ్వంసకర సామర్థ్యాలను కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వారంలో బుధవారం నుంచి శుక్రవారం వరకు ఆయన పలు కీలక ఆయుధ కర్మాగారాలను సందర్శించారు. ఈ పర్యటన వివరాలను ఉత్తర కొరియా అధికారిక మీడియా వెల్లడించింది. 'కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ' (కేసీఎన్ఏ) కథనం ప్రకారం.. రూలింగ్ వర్కర్స్ పార్టీ సెంట్రల్ మిలిటరీ కమిషన్ వైస్ ఛైర్మన్ పాక్ జోంగ్ చోన్‌తో సహా పలువురు ఉన్నతాధికారులు కిమ్ వెంట ఉన్నారు. ఈ సందర్భంగా కిమ్ మాట్లాడుతూ.. "యుద్ధాన్ని నిరోధించడం, యుద్ధంలో పోరాడటం అనే రెండు కీలక బాధ్యతలను మన ఆర్టిలరీ సమర్థంగా నిర్వర్తించాలి. దీని కోసం అత్యంత విధ్వంసకర, బహుముఖ దాడి సామర్థ్యాన్ని కలిగి ఉండాలి" అని స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన సైన్యాన్ని నిర్మించాలనే పార్టీ వ్యూహాత్మక విధానంలో ఆయుధ పరిశ్రమ కీలక పాత్ర పోషించాలని కిమ్ ఉద్ఘాటించారు. దాడి, రక్షణ ఆయుధాలలో కృత్రిమ మేధ (ఏఐ) స్థాయిని పెంచడం, ఫిరంగి ఆయుధాల ఆటోమేషన్, ఉత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరచడం వంటి విధానపరమైన పనులను ఆయన నిర్దేశించారు.

108 ప్రసాదాలతో గణనాథునికి నైవేద్యం

*** 400 మంది కాలనీవాసులకు ప్రసాద వితరణ**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తామ్మిదో వార్డు మంజునగర్ వద్దగల శ్రీ వినాయక కాలనీ (వెంగళరావు వెంచర్)లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథునికి 108 రకాల ప్రసాదాలతో నైవేద్యం సమర్పించారు. కాలనీలోని కుటుంబ సభ్యులు స్వయంగా వివిధ రకాల ప్రసాదాలను తయారు చేసి తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో వినాయకుడికి సమర్పించారు.అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. సుమారు 400 మంది కాలనీవాసులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పైతరి మహేష్ మాట్లాడుతూ.. శ్రీ వినాయక కాలనీలో సుమారు 300 కుటుంబాలు నివసిస్తున్నాయని, కాలనీవాసులందరి సహకారంతో ఒకే గణపతిని ప్రతిష్ఠించి నవరాత్రులను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి కుటుంబ సభ్యునికి వారు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

విద్యాభివృద్ధికి పెద్దపీట

*** కేజీబీవీలో అదనపు గదులు, ప్రయోగశాల ప్రారంభం**



భూపాలపల్లి, :(ప్రజా స్ఫూర్తి): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం రేగొండ కేజీబీవీలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు,ఆధునిక ప్రయోగశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. హాస్టళ్లలో మెస్ చార్జీలు పెంచడంతోపాటు విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి ఆహారం, వసతి, తాగునీరు, పరిశుభ్రత, బోధన తదితర సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



హత్నూర, (ప్రజాస్ఫూర్తి): హత్నూర మండలంలోని దౌల్తాబాద్, బోరుపట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన ప్రదేశాలను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ శనివారం సందర్శించి పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన ఆయన, నిర్వాహకులు , అధికారులకు పలు సూచనలు, జాగ్రత్తలను తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించాలని ఎస్పీ సూచించారు. నిమజ్జన ప్రదేశాల్లో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రక్షణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య, ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి నిబంధనలు పాటిస్తూ వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ కోరారు.


ఉపాధ్యాయులే సమాజ నిర్మాణ శిల్పులు



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి) : ఉపాధ్యాయులే సమాజ నిర్మాణ శిల్పులని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లాలో విశిష్ట సేవలందించిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని అన్నారు. సమాజ పురోగతికి విద్యే మూలాధారమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ లలిత, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ లో నీటి కొరత - నీళ్లు లేవు.. నిధులు లేవు





ప్రజా స్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట మున్సిపాలిటీలో మంచినీటికి తీవ్రమైన కొరత ఏర్పడింది. మంచినీటి సరఫరా తగ్గిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పలు వార్డుల్లో సరఫరా చేస్తున్న నీళ్లు తమకు సరిపోవటం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా విద్యానగర్ వంటి ప్రాంతాలలో మంచినీటి సరఫరా సరిగా జరగకపోవడం వలన ప్రతిరోజు మున్సిపల్ ట్యాంకుల ద్వారా ఇంటింటికి నీటి సరఫరా చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. మరో పక్కన ఎన్ లిసా ప్రభావంతో వర్షాలు పడటం లేదు. తీవ్రమైన ఎండలతో బోర్లు ఎండిపోయి ప్రజలు నీటి కొరత ఎదుర్కొంటున్నారు. గతంలో ఇమాంపేట ప్లాంట్ నుండి మున్సిపాలిటీ రోజు 22 ఎమ్ఎల్ డి నీటి సరఫరా జరిగేదని, ప్రస్తుతం 16 ఎమ్ఎల్ డి ల నీటి సరఫరా జరుగుతుందని తెలుస్తుంది. నీటి సరఫరా తగ్గడంతో వస్తున్న నీళ్ల పట్టణానికి అన్ని వార్డులకు సరఫరా చేయలేక మునిసిపల్ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. అయితే మున్సిపల్ నీటికి ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేయడానికి కూడా మున్సిపాలిటీ వద్ద నిధుల కొరత ఏర్పడింది. దోసపాడు నుంచి నీటి సరఫరా పునరుద్ధరణ చేయడానికి 20 కోట్ల వరకు ఖర్చవుతుంది. కానీ మున్సిపాలిటీ వద్ద నిధులు లేవు. స్థానికంగా అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే లేకపోవడం వలన నిధుల సమస్య ఏర్పడుతుంది. ఇక్కడ ఏ పని చేయాలన్నా నిధులు మంజూరు కావడం లేదు. ఇమాంపేట నుండి సూర్యాపేటకు మరొక పైప్ లైన్ వేస్తామని ఇటీవల మునిసిపల్ చైర్మన్ చెప్పినప్పటికీ అది ఎప్పుడు మొదలవుతుందో తెలియదు. సూర్యాపేటకు శాశ్వతంగా మంచినీటి సమస్య పరిష్కారం చేయాలంటే పాలేరు జలాలే ద్వారానే జరుగుతుంది. కానీ పాలేరు జలాలను పేట కు తీసుకుని రావడానికి 100 కోట్ల రూపాయలు వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. గతంలో ఈ దిశగా ప్రయత్నాలు జరిగినప్పటికీ మధ్యలోనే పాలేరు జలాలు ప్రాజెక్టు అటకెక్కింది. సూర్యాపేటకు గతంలో మాదిరిగ 22 ఎమ్ఎల్ డి ల నీటి సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. చాలామంది కౌన్సిలర్లు కూడా ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో నీటి కొరతపై చైర్మన్ ను నిలదీశారు. తమ వార్డులకు కు మంచినీరు సరిపోవటం లేదని కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. అయినప్పటికీ సూర్యాపేటలో నీళ్లు లేవు, నిధులు లేవు అనే పరిస్థితి ఏర్పడింది. దోసపాడు ప్రాజెక్టు పునరుద్ధరణ చేయాలనే డిమాండ్ ఎక్కువగా వినిపిస్తుంది.

నిర్మల్‌లో యువతకు ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణ

*** ఈ నెల 28 నుంచి తరగతులు ప్రారంభం**



ప్రజా స్ఫూర్తి, భైంసా: పోలీస్ ఉద్యోగాలను లక్ష్యంగా చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సహకారంతో ఉచిత ప్రీ రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ఈ నెల 28వ తేదీ సోమవారం నుంచి నిర్మల్‌లో శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పోటీ పరీక్షలకు సంబంధించిన వివిధ సబ్జెక్టులపై శిక్షణ, పరీక్షల విధానంపై అవగాహనతో పాటు అవసరమైన మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న ఆసక్తిగల అభ్యర్థులు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓను సంప్రదించి బయోడేటాను సమర్పించి శిక్షణలో అడ్మిషన్ పొందాలని ఎస్పీ సూచించారు. శిక్షణకు సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీస్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్న నిర్మల్ జిల్లా యువత ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో శిక్షణ పొంది పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

జగద్గిరిగుట్ట డివిజన్ లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి : జగద్గిరిగుట్ట డివిజన్ లో ఆరవ రోజు గణేష్ నవరాత్రుల సందర్భంగా యువ నాయకులు కొలుకుల జైహింద్ శనివారం సంజయ్ పూరి కాలనీ, పొలాల బస్తీ, న్యూ రాజీవ్ గాంధీ నగర్, భూదేవి హిల్స్, బస్తీలలో వినాయక మండపాలను సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్ కుమార్, విట్టల్ గౌడ్, రాయి విగ్నేష్, విట్టల్ ముదిరాజ్, సాయిలు యాదవ్, మధు, కిషోర్, మల్లా చారి, వెంకటేష్, ఎర్ర లక్ష్మయ్య, అంజయ్య యాదవ్, తిరుపతిరావు, హనుమంతు యాదవ్, యాదగిరి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం కాని సమీక్ష సమావేశాలు ఎందుకు?

*** చిగురుమామిడి మండల స్థాయి అభివృద్ధి సమీక్ష సమావేశంలో సర్పంచుల ఆగ్రహం..**



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:మండల కేంద్రంలోనిర్వహించిన చిగురుమామిడి మండల స్థాయి అభివృద్ధి సమీక్ష సమావేశం ప్రజా ప్రతినిధుల నిలదీతలు,ఆవేదనల మధ్య సాగింది. ప్రజా సమస్యలు ప్రస్తావించినా అధికారులు స్పందించకపోవడంపై సర్పంచులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.సమస్యలు పరిష్కారం కాని ఇలాంటి సమావేశాలు ఎందుకు..? అంటూ అధికారులను నిలదీశారు.ఈ సమావేశంలో ముఖ్యంగా విద్యుత్ శాఖ తీరుపై సర్పంచులు మార్క రాజకుమార్ గౌడ్,కాటం సంపత్ రెడ్డి,జంగా శిరీష రెడ్డి,ఒంటెల కిషన్ రెడ్డి, గునుకుల మధుసూదన్ రెడ్డి,సాంబారి భారతమ్మ,సన్నీళ్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పేరుకుపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.అదేవిధంగా,వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యంపై ఉల్లంపల్లి సర్పంచ్ అలువాల శంకర్ తీవ్రంగా నిలదీశారు.గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వైద్యశాఖాధికారుల్లో చలనం లేదని రేకొండ సర్పంచ్ అల్లెపు సంపత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేకొండ గ్రామంలో ఎదురవుతున్న సమస్యలపై ఆ గ్రామ సర్పంచ్ అల్లెపు సంపత్ సమావేశంలో తన ఆవేదనను వెళ్లగక్కారు.రేకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం ఆసుపత్రి భవనం సైతం శిథిలావస్థకు చేరిందని ఆందోళన వ్యక్తం చేశారు.తక్షణమే నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రేకొండ గ్రామానికి సరైన రవాణా సౌకర్యం లేదని, తక్షణమే బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థులు,ప్రజల ఇబ్బందులను తీర్చాలని కోరారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం నిత్యం సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు తెలిపిన సమస్యలను స్వతరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమీక్షా సమావేశంలో హుస్నాబాద్ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మండల స్పెషల్ ఆఫీసర్ చత్రు నాయక్, ఎంపీడీవో రామ్మోహన్ చారి, తహసిల్దార్ కనకయ్య, సింగిల్విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్,పలు గ్రామాల సర్పంచులు అకవరం భవాని, చింతపూల నరేందర్,బోయిని రమేష్,పీచు సత్యనారాయణ రెడ్డి,గోగూరి లక్ష్మి,తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం



ప్రజా స్ఫూర్తి, భైంసా: స్వచ్ఛతా హి సేవా ప్రచారంలో భాగంగా వివిజి రామ్ జి, సెర్ప్ సిబ్బందితో జిల్లా గ్రామీణ స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అవగాహన సమావేశం నిర్వహించారు.సమావేశంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ, చెత్తను వివిధ పద్ధతుల్లో వేరు చేయడం, తగ్గించడం, పునర్వినియోగం, పునరుత్పత్తి పద్ధతులను ప్రోత్సహించడం పై కూలంకషంగా వివరించారు.వ్యర్థాల నుండి సంపద సృష్టించే విధానాలు,పరిశుభ్రత, పారిశుధ్యం, చెత్త నిర్వహణ పద్ధతులపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పించారు. గ్రామాలు పచ్చదనంతో, పరిశుభ్రంగా వికసించాలంటే సమాజ భాగస్వామ్యం ఎంతో అవసరమని, పర్యావరణహిత స్థిరమైన జీవన పద్ధతులను పెంపొందించుకోవాలని వివరించారు. అనంతరం అందరూ స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం



హత్నూర, (ప్రజాస్ఫూర్తి): హత్నూర మండలంలోని దౌల్తాబాద్‌లో వినాయక్ చౌక్ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఎమ్మార్వో షేక్ పర్వీన్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పురోహితులు మాణిక్ శర్మ, కన్నయ్య పంతులు, నాయకులు కొన్యాల వెంకటేశం, వావిలాల నరసింహులు, కొన్యాల సతీష్, వినాయక్ చౌక్ సభ్యులు చంద్రమోహన్, కొన్యాల శ్రీనివాస్, అనిల్ గౌడ్, తరుణ్, రాజు, సాయి, శ్రీకాంత్ గౌడ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని పూజలో పల్లపోతు శ్రీనివాస్ దంపతులు



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణంలోని పెద్ద బజార్ లో ఏర్పాటు చేసిన గణనాథుని పూజ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా నాయకులు , రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా ట్రెజరర్ పల్ల పోతు శ్రీనివాస్ (వాసు) దంపతులు . ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి : ఎనగందుల బిక్షపతి



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా వ్యాప్తం గా నిర్వహించనున్న వినాయక నిమజ్జ న ఉత్సవాలను శాంతియుత వాతావ రణంలో విజయవంతంగా నిర్వహించు కోవాలని విశ్వహిందూ పరిషత్ (విహెచ్ పీ) జిల్లా కార్యవర్గం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా శనివారం జిల్లా కార్యవ ర్గ సభ్యులు పట్టణంలోని వినాయక వి గ్రహాలు నిమజ్జనం చేయనున్న నెల్లుట్ల చెరువును సందర్శించి, ప్రభుత్వ ఆధ్వ ర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను పరిశీ లించారు.ఈ సందర్భంగా విహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు ఎనగందుల బిక్షపతి మాట్లాడుతూ ప్రకృతి, పర్యావరణ పరి రక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వా లని కోరారు. చెరువులో ఎలాంటి కలు షితాలు కలపకుండా కేవలం విగ్రహాల ను మాత్రమే నిమజ్జనం చేయాలని సూ చించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు, వివాదాలు చోటు చేసుకోకుండా పోలీసులు సమర్థవంత మైన బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు.

వినాయక నిమజ్జనోత్సవానికి అన్ని రకాల ఏర్పాట్లు

*** ఉత్సవ సమితి అధ్యక్షుడు కర్నాటి యాదగిరి.**



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ: నల్లగొండలో వినాయక నిమజ్జనోత్సవానికి నల్లగొండ నగర గణేష్ ఉత్సవ సమితి తరపున అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కట్ట సూర్య సంపత్ తెలిపారు. నల్లగొండ లోని ఉత్సవ సమితి కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నగరంలో 900కు పైగా విగ్రహాలు ఏర్పాటు చేయగా, అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ఇప్పటికే నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేసామని అన్నారు.ఈ నెల 23న జరిగే గణేష్ నిమజ్జనోత్సవం కోసం నల్లగొండ బైపాస్ లోని వల్లభరావు చెరువు, హాలియా వద్ద ఉన్న నాగార్జున సాగర్ ఎడమ కాలువ వద్ద నిమజ్జనం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.. 9 ఫీట్లు లోపు ఉన్న విగ్రహాల కు నల్లగొండ వల్లభరావు చెరువు, 10 ఫీట్లు ఆ పై ఎత్తు కలిగిన విగ్రహాలను సాగర్ ఎడమ కాలువ వద్ద నిమజ్జనం చేసుకోవాలనే సూచించారు.ఇప్పటి వరకు దాదాపు 2వందలకు పైగా విగ్రహాల నిమజ్జనం జరిగిందని తోపాటు. స్థానికంగా ఉన్న రోడ్లు మరమ్మత్తు తో పాటు విద్యుత్ వైర్లు సరిచేయించే విధంగా మున్సిపల్ అధికారులకు కోరామని అన్నారు.నవరాత్రులు ఎంత గొప్పగా నిర్వహిస్తున్నారో, నిమజ్జనోత్సవం కూడా అంతే వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి కోశాధికారి ఓరుగంటి వంశీ, ఉపాధ్యక్షులు రాయల కృష్ణయ్య, కార్యదర్శులు ఉంద్యాల ప్రకాష్ రెడ్డి, భజరంగ్ దళ్ నరసింహ, తేలు అన్నరవి, పోట్టిపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జనగామ–హుస్నాబాద్ ప్రధాన రహదారిపై భారీ గుంత

*** ప్రమాదకరంగా మారిన రోడ్డు ను మర మ్మతులు చేపట్టాలని వాహనదారుల డిమాండ్.**



నర్మెట/జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని నర్మెట మండలం హనుమంతపూ ర్ - దొడ్లగడ్డ తండా వద్ద జనగామ - హుస్నాబాద్ ప్రధాన రహదారి మధ్య లో భారీ గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. రోజురోజుకూ గుంత విస్తరి స్తుండటంతో వాహనదారులు తీవ్ర ఆం దోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంత కనిపించక ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడిపో తున్నారని స్థానికులు తెలిపారు. ప్రధా న రహదారి కావడంతో నిత్యం వందలా ది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటా యి.ఆర్టీసీ బస్సులు,ఆటోలు,కార్లు గుం తను తప్పించుకునేందుకు అకస్మాత్తు గా బ్రేకులు వేయడంతో వెనుక వచ్చే వాహనాలు ఢీకొనే ప్రమాదం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. ఇదే మార్గంలో విద్యార్థులు, రై తులు కూడా ప్రయాణిస్తుండటంతో ఎ ప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు. ఎలాం టి ప్రాణ నష్టం జరగకముందే సంబంధి త ఆర్అండ్బీ అధికారులు స్పందించి గుంతను వెంటనే పూడ్చడంతో పాటు రహదారికి పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు,స్థానిక ప్రజ లు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 50వ డివిజన్ దుర్గుడ బస్తీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజాకార్యక్రమాన్ని తిలకించారు, అనంతరం అన్నదానాన్ని ప్రారంభించి బస్తీ ప్రజలకు, భక్తులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు సికిందర్ సింగ్, పుణ్ణం సింగ్, గోవింద్ సింగ్, రథం కౌర్, నంగి కౌర్, బహద్దూర్ సింగ్, బీమా సింగ్, పవన్ సింగ్, బల్వం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టంతో చదివితేనే లక్ష్యం సాధ్యం

*** విద్యార్థినులకు డాక్టర్ రియాజ్ సూచన**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మహబూబాబాద్ లో ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థినులకు ఫ్రెషర్స్ డే వేడుకలను ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సదానందం మాట్లాడుతూ,జిల్లాలో అత్యధిక అడ్మిషన్లు,ఫలితాలు సాధిస్తున్న బాలికల కళాశాల ఇదేనని,విద్యార్థినులు క్రమశిక్షణతో హాజరైతే లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు. అధ్యాపకులు ఎంసెట్,ఫిజిక్స్ వాలా,ఖాన్ అకాడమీ ద్వారా మంచి మార్గంలో నడిపిస్తున్నారని, ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్య అతిథి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ,లక్ష్యాన్ని కష్టంతో కాదు, ఇష్టంతో చదివితేనే సాధిస్తారని,సెల్ ఫోన్ ను జ్ఞానం కోసం వాడాలని,అపజయం ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు.జిల్లా ఇంటర్ విద్యాధికారి మదర్ గౌడ్,డాక్టర్ పొక్కుల సదానందం మాట్లాడుతూ విద్యార్థినులు పట్టుదలతో ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ వి.వి. నాగేందర్, పెండ్లి అశోక్, 11వ వార్డు కౌన్సిలర్ బోడ రవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చొప్పరి శ్రీనివాస్,సీనియర్ అధ్యాపకులు సాదిక్ అలీ, పర్వీన్ బేగం, రవికిరణ్,నవీన్ కుమార్,రియాజ్, స్వాతి,భార్గవి, కిరణ్, స్వరూప,సృజన,పూర్ణిమ,రవి,భాగ్యలక్ష్మి,లక్ష్మి, ఉమా,అక్షర, ప్రభాకర్,నవోదయ, వెంకన్న,మహమ్మద్ బాషా,జానీ తదితరులు పాల్గొన్నారు.అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్లాదకరంగా సాగాయి.

వాట్సాప్‌లో మహిళా సర్పంచ్‌ను వేధించిన వ్యక్తిపై కేసు నమోదు

*** వివరాలు వెల్లడించిన చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్..**



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన మహిళా సర్పంచ్‌ను వాట్సాప్ ద్వారా వేధింపులకు గురిచేసిన వ్యక్తిపై చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన కత్తుల రమేష్ అనే వ్యక్తి సర్పంచ్‌కు వాట్సాప్ ద్వారా అత్యంత అవమానకరమైన మెసేజ్‌లు, ఆడియో రికార్డింగులు పంపడమే కాకుండా,ఆమె వ్యక్తిగత జీవితంపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తూ బెదిరింపులకు గురిచేశారని ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.దీనిపై బాధితురాలు పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు చిగురుమామిడి పోలీసులు కత్తుల రమేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.రమేష్ పంపిన వాట్సాప్ మెసేజ్‌లు,ఆడియో రికార్డింగులతో కూడిన ఎలక్ట్రానిక్ ఆధారాలను పోలీసులు ప్రస్తుతం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.పూర్తి ఆధారాల సేకరించిన అనంతరం రమేష్ పై చట్టపరమైన తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్సై వివరించారు.

వాలీబాల్ పోటీల్లో ఎం జె పి విద్యార్థుల ప్రథమ స్థానం



నర్సాపూర్, ప్రజాస్ఫూర్తి : వాలీబాల్ పోటీలలో ఎం జె పి విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ హరిబాబు తెలిపారు.మెదక్ జిల్లా ఎస్ జి ఎఫ్ వాలీబాల్ పోటీలలో ఎం జె పి కౌడిపల్లి,తునికి విద్యార్థులు అండర్ 17 విభాగంలో ద్వితీయ స్థానం అలాగే అండర్ 14 విభాగంలో ప్రథమ స్థానం సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు.వాలీబాల్ పోటీలలో మంచి ప్రతిమ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులను ఎం జె పి ప్రిన్సిపల్ వారి సిబ్బంది ఏటిపీ జ్యోతి, పి.డి అంజలి, పి ఈ టి లు శేఖర్, భరత్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

యూనివర్సిటీ క్రీడలలో ద్వితీయస్థానం సాధించిన ఎస్ ఎల్ ఎన్ ఎస్ విద్యార్థులు



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: ఈ నెల 17, 18 వ తేదీ లలో మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర కళాశాలల క్రీడా పోటీలలో స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళాశాలకి చెందిన మహిళా క్రీడాకారులు కబడ్డీ లో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. కళాశాల టీమ్ కు చెందిన ఏ.పూజ, బీకాం మొదటి సంవత్సరం విద్యార్థిని డిసెంబర్ మాసంలో కృష్ణా విశ్వ విద్యాలయం, మచిలీపట్నం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో జరుగు సౌత్ జోన్ టోర్నమెంట్ కు మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం తరపున ఎంపిక కాగా ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ హుస్సేన్ బహుమతులను అంద జేశారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.ఎన్. వంశ తిలక్ గెలుపొందిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల వ్యాయామ అధ్యాపకులు బి. పాండురంగంని గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ గంజి అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి. బాల్ రెడ్డి, కె. కిష్టయ్య, ఎన్. సుధ, అతర్ ఫరీన్, సతీశ్, శివ నాగేందర్ పాల్గొని అభినందనలు తెలిపారు.

నూతన కోర్టు భవనం ప్రారంభం



మరిపెడ,మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి: మరిపెడ మండల కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ నూతన కోర్టు భవనాన్ని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఈ.వి. వేణుగోపాల్,జస్టిస్ ఎన్.రాజేశ్వరరావు, జస్టిస్ బి.ఆర్. మధుసూదనరావు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జస్టిస్ ఈ.వి. వేణుగోపాల్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థను ప్రజలకు చేరువ చేయడం,పెండింగ్ కేసుల పరిష్కారానికి వేగం తీసుకురావడం అందరి బాధ్యత అని అన్నారు.జిల్లా కలెక్టర్ న్యాయస్థాన అభివృద్ధిలో చూపుతున్న నిబద్ధతను అభినందించారు. మరిపెడ కోర్టు ఏర్పాటుకు సహకరించిన కలెక్టర్, పోలీసు అధికారులు, పి డి జె మురళీ మోహన్,బార్ అసోసియేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు.జస్టిస్ ఎన్. రాజేశ్వరరావు, జస్టిస్ బి.ఆర్. మధుసూదనరావు మాట్లాడుతూ తక్షణ న్యాయ సేవలు అందించాలని సూచించారు. అంతకుముందు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ విప్ డా. జాటోత్ రామచంద్రు నాయక్,కలెక్టర్ స్నేహ శబరిష్,ఎస్పీ డా. శబరిష్ న్యాయమూర్తులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పిడిజె డి.కె.మురళీ మోహన్,జడ్జిలు శాలిని షాకెల్లి,స్వాతి మురారి,కృష్ణతేజ్,ధీరజ్ కుమార్,జీవన్ కుమార్,మహతి వైష్ణవి,అఖిల,దిలీప్ కుమార్ నాయక్, సూర్య చంద్రకళ, క్యాన్ లాల్,చండే శారీ దేవి,జ్యోత్స్న, కలెక్టర్,ఎస్పీ,బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాస కార్యక్రమం

ప్రజాస్ఫూర్తి ,జన్నారం:జన్నారం మండలంలోని బంగారు తండా అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణి మరియు ముర్మిడుగు గ్రామపంచాయతీ పరిధిలోని కొమ్ముగూడ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత ల ఆధ్వర్యంలో శనివారం పోషణ మాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని, తల్లులకు పిల్లలకు సమతుల్య ఆహారం పెట్టాలని బిడ్డ ఎదుగుదలకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు.ప్రతి గర్భిణీస్త్రీ మంచి ఆహారం తీసుకోవాలని,వైద్యులు సూచించిన వ్యాయామాలను చేయాలని, తగినంత విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. అలాగే పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రుపాలు పట్టించాలని అవి బిడ్డకు అమృతంతో సమానమని అన్నారు.ఈ కార్యక్రమంలో బంగారు తండా సర్పంచ్ నిర్మల, డాక్టర్ గంగాదేవి, హెల్త్ డిపార్ట్మెంట్ పోషణ ఏఎన్ఎం సులోచన, హెల్త్ అసిస్టెంట్ పోచన్న, ఆశా వర్కర్లు ,అంగన్వాడీ టీచర్లు, గర్భిణులు బాలింతలు పాల్గొన్నారు.

ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



ప్రజాస్ఫూర్తి , జన్నారం: ఇటీవలే ఎన్ ఎస్ యు ఐ మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమింపబడిన మండల కేంద్రానికి చెందిన సోహెల్ షా ను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ ఫసి ఉల్లా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి విభాగంలో చేసిన సేవలను గుర్తించి అధిష్టానం సోహెల్ షా ను ఎన్ ఎస్ యు ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా నియమింపబడ్డాడని తెలిపారు.నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సహకారంతో భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది పార్టీకి మరిన్ని సేవలందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎండి రియాజుద్దీన్, వార్డు సభ్యుడు మోసిన్ షా ఖాన్, రజాక్, నిర్మల్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి అజ్మత్ ఖాన్, గంగన్న యాదవ్, నర్సింగరావు, రాజేష్ ,శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌లో ఘనంగా లంబోదరుడికి పూజలు



ప్రజాస్ఫూర్తి, భైంసా:నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలో ప్రతిష్ఠించిన మోక్ష కర్ర గణపతిని ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పాటిల్ భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భోజన్న, మాజీ సర్పంచ్లు రమణారెడ్డి, సత్యం, కనకాపూర్ మాజీ సర్పంచ్ ముత్యం,పాటు గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్ మోక్ష కర్ర గణపతిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



ప్రజాస్ఫూర్తి, భైంసా: నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో కొలువుదీరిన మోక్ష కర్ర గణపతిని మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి మాజీ ఎంపీపీ లలిత. భోజన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. ఆసమ్ మాధవ్ గైక్వాడ్ సాయినాథ్ అబ్దుల్లాపూర్ గ్రామస్థులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విఠల్ రెడ్డిని గ్రామస్థులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

యువతకు జాబ్ మేళాలు ఎంతో అవసరం

*** ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: కోదాడలోని సెయింట్ జోసఫ్ సి సి ఆర్ విద్యానిలయంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , వారి సతీమణి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ శంకర్ నాయక్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ , ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో వివిధ ప్రముఖ కంపెనీలు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జాబ్ మేళాకు హాజరైన యువతతో మాట్లాడి, ఉద్యోగ అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇలాంటి మెగా జాబ్ మేళాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి జాబ్ మేళాలు తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించినట్లయితే యువతకు ఉపాధి అవకాశాలు లభించి జీవితంలో నిలదొక్కుకుంటారని అన్నారు. ఈ జాబ్ మేళాకు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ కంపెనీలకు ఎంపికైన యువతకు అక్కడే ఆర్డర్ కాపీలను అందజేశారు

వైఎన్ పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని 30వ వార్డు హైటెక్ కాలనీ ఇందిరా నగర్ లో వైఎన్ పీఎస్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి దాసరి పవన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్సా మల్సూర్ గౌడ్, పాలకుర్తి వెంకట్ గౌడ్, ముక్కిడి యాదగిరి, శ్రీధర్, సోమా ప్రవీణ్, జితేందర్, రాచూరి నవీన్,దాసరి నవీన్, సైదులు, సాయి, రాచూరి నాగేందర్, అంజన్,ముక్కిడి బాలు గౌడ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రూ 50 వేల విలువైన 10 సిమెంట్ బెంచీల విరాళం



భువనగిరి,ప్రజాస్ఫూర్తి: రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో, జెషాపూర్‌లోని కేపాల్ బోన్స్ సెట్టింగ్ సెంటర్ అధినేత డా. ఏంపల్ల బుచ్చిరెడ్డి దాతృత్వంతో భువనగిరి జిల్లా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి రూ.50,000 విలువైన 10 సిమెంట్ బెంచీలను అందజేశారు.ఈ బెంచీలను రోటరీ క్లబ్ ప్రతినిధులు అసిస్టెంట్ గవర్నర్ పకీర్ కొండల్ రెడ్డి, కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి చీఫ్ సూపరింటెండెంట్ డా. జయలక్ష్మికి అందజేశారు.ఈ సందర్భంగా డా. జయలక్ష్మి మాట్లాడుతూ రోగులు మరియు వారి సహాయకులకు ఉపయోగపడేలా సిమెంట్ బెంచీలను అందించిన రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ సేవలను కొనియాడారు. సమాజ సేవలో రోటరీ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు జిల్లాల కొండల్ రెడ్డి, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, కొమ్మిడి రవీందర్ రెడ్డి, కోశాధికారి కొంతం పద్మారెడ్డి, సభ్యులు గూడూరు అశోక్ రెడ్డి, ఎస్పీ ఉపేందర్ రావు, ఆసుపత్రి వైద్యులు డా. చంద్రశేఖర్, డా. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ మెగా జాబ్ మేళాకు జిల్లా నుంచి 623 మంది అభ్యర్థులు హాజరు

*** జిల్లా ఇన్చార్జి కలెక్టర్ భాస్కర్ రావు**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: కోదాడలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి 623 మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు.జిల్లా నుంచి అభ్యర్థులను మెగా జాబ్ మేళాకు తరలించేందుకు ప్రత్యేకంగా 16 బస్సులను ఏర్పాటు చేసి, అభ్యర్థులను కోదాడకు సురక్షితంగా తరలించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, పాలిటెక్నిక్, ఐటీఐ తదితర కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. మెగా జాబ్ మేళాకు జిల్లా నుంచి అభ్యర్థులను తరలించే ప్రక్రియను జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు స్వయంగా పర్యవేక్షిస్తూ, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి అవసరమైన ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను విజయవంతం చేయడంలో సహకరించిన అభ్యర్థులు, అధికారులు, సిబ్బంది మరియు సంబంధిత శాఖల ప్రతినిధులకు ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా ఆటో డ్రైవర్లకు సూచనలు



బయ్యారం,మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ జిల్లా అధికారి శంకర్ నాయక్ ఆదేశాల మేరకు,బయ్యారం, మహబూబాబాద్‌లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ఆటో డ్రైవర్ల పాత్ర కీలకమని,ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ట్రాఫిక్ సిగ్నల్స్,రోడ్ మార్కింగ్‌లు,రిఫ్లెక్టర్లు గమనిస్తూ నడపాలని,రెడ్ సిగ్నల్ వద్ద ఆపాలని,గ్రీన్ సిగ్నల్ వచ్చాకే వెళ్లాలని,ఆరెంజ్ సిగ్నల్ వద్ద అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మలుపులు,కూడళ్లు, పాఠశాలలు, ఆసుపత్రుల వద్ద వేగం తగ్గించాలన్నారు.ఓవర్ లోడింగ్ చేయవద్దని,మద్యం సేవించి,సెల్ ఫోన్ మాట్లాడుతూ,అతివేగంతో నడపవద్దని హెచ్చరించారు. పర్మిట్,ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్,లైసెన్స్ పత్రాలు సక్రమంగా ఉండాలని,బ్రేకులు, టైర్లు,లైట్లు, ఇండికేటర్లు తనిఖీ చేసుకున్న తర్వాతే వాహనం నడపాలని సూచించారు. రాత్రి వేళల్లో రిఫ్లెక్టర్లు,లైట్లు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని, ప్రయాణికులను సురక్షిత ప్రదేశంలోనే ఎక్కించి దించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ వి ఐ లు ఖాసిం సాహెబ్, వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

రంగారెడ్డినగర్ లోని పరిశ్రమలను సందర్శించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : గాంధీనగర్ పారిశ్రామిక వాడలోని రంగారెడ్డి నగర్ లో గల పరిశ్రమలను జాతీయ విద్యా విధానం లో భాగంగా శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రంగారెడ్డినగర్ లోని మానస టూల్ టెక్,కాస్మోలజి ప్రైవేటు లిమిటెడ్,లోర్వెన్ పెయింట్స్ అండ్ కెమికల్కం పెనీలను సందర్శించి పరిశ్రమలలో తయారు అవుతున్న ఉత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. సీఎన్సి, వివిసీ మెషీన్లు, సర్ఫేస్ గ్రైండింగ్, విడిభాగాల తయారీ ,పెయింట్ తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. వృత్తి నైపుణ్యాలు, వ్యవస్థాపకత, భద్రతా ప్రమాణాలు ,కార్మికుల గౌరవం వంటి అంశాలపై విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్పన మాట్లాడుతూ విద్యార్థులు పరిశ్రమలను సందర్శించడం అనేది వారి విద్యా ప్రయాణంలో అత్యంత కీలకమైనదన్నారు. వృత్తి నైపుణ్యాలు, వ్యవస్థాపకత, భద్రతా చర్యలు , కార్మికుల గౌరవాన్ని అర్థం చేసుకోవడానికి ఈ కార్యాచరణ వారికి సహాయపడిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మానస టూల్ టెక్ అధినేత ప్రముఖ కవి వాకిటి రామ్ రెడ్డి కి కాస్మోలాజి ప్రైవేటు అధినేత రాజగోపాల్ కి ,లార్వెన్ పెయింట్స్ & కెమికల్స్ వారికి, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మానస టూల్ టెక్ అధినేత, ప్రముఖ కవి వాకిటి రామిరెడ్డి మాట్లాడుతూ చిన్ననాటినుంచే విద్యార్థులకు పరిశ్రమలపై, పరిశ్రమల ఉత్పత్తులపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ నిర్వాహకులు రాజగోపాల్, సంతోష్, ఉపాధ్యాయులు కుమార్, మాధవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ప్రజా ప్రతినిధులు ఉన్న చోట నిధుల విడుదలలో ఎమ్మెల్యేల వివక్షత

*** సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: సిపిఎం పార్టీ సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు అనంతరం జిల్లా డిఆర్ఓకు వినతిపత్రం అందజేసి ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిపిఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ మాట్లాడుతూ ప్రధానంగా జిల్లాలో సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధులు ఉన్నచోట నిధులు కేటాయింపులో ఎమ్మెల్యేలు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారు. అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నటువంటి గ్రామాలకు కేటాయించడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి యొక్క సమతుల్యం దెబ్బతింటుంది అన్ని అన్నారు అయితే ఇక్కడ మొత్తం ఎమ్మెల్యేలకు అన్ని గ్రామాల ప్రజలు ఓట్లు వేశారు రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం కోసం ప్రజలు కష్ట పడ్డారు. అరకంగా అన్ని గ్రామాలను సమదృష్టితో చూడాల్సినటువంటి శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యులు తమ నిధుల సమస్యను బట్టి సమస్యకు తీవ్రతను బట్టి గ్రామాలకు కేటాయించకుండా వివక్షత పాటించడం సరైనది కాదు దాంతో పాటు జిల్లా అధికారులు కూడా ఏదైనా వినతి పత్రం ఇస్తే జవాబుదారి తనం ఉండట్లేదు దరఖాస్తు ఒక ఫలితాన్ని మళ్లీ దరఖాస్తు ఇచ్చినటువంటి వారికి తెలియజేయడం లేదు కాబట్టి దీన్ని నిరసిస్తూ శనివారం ధర్నా చేశారు. రామన్నపేట మండలం లో రామన్నపేట నుండి పల్లె పహాడ్ వరకు ప్రధానమైనటువంటి రోడ్డు సుమారు 30 నుంచి గ్రామాలకు లింకు ఉన్నటువంటి కీలకమైన రోడ్డు పూర్తిగా గుంతల మాయమై అద్వానంగా మారినా కూడా స్థానిక శాసనసభ్యులు పట్టించుకుని పరిస్థితి కనపడుతుంది అదే విధంగా దుబ్బాక గ్రామంలో ఒక ట్యాంక్ కు మెట్లు లేకపోవడం వల్ల శుభ్రత చేయడానికి ఇబ్బంది అవుతుంది కాబట్టి ట్యాంకు మెట్లు కట్టడంలో కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు సుంకిశాల గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రావట్లేదు అలాగే అనాజిపురం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నది చౌటుప్పల మున్సిపల్ 16వ వార్డులో నాగులకుంట పనులు ఇప్పటికి ముందుకు సాగడం లేదు అలాగే ఆలేరు మండలంలో తూర్పు గూడెం గ్రామం లో నిధులు విడుదలలో ఎమ్మెల్యే గారు స్పందన సరిగ్గా లేదనేటువంటి విషయం అనేక విషయాలపై ఈనాడు పత్రం ఇచ్చాము ఇప్పటికైనా శాసనసభ్యులు తమ నిధులను సమదృష్టితో పంపించాల్సిందిగా కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, వలిగొండ మండల కార్యదర్శి సిరుపంగి స్వామి రామన్నపేట మండల కార్యదర్శి మునిపంపుల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం దుబ్బాక గ్రామ సర్పంచ్ గట్టు నరసింహ,సుంకిశాల సర్పంచ్ సంధ్య, చౌటుప్పల్ 16వ కౌన్సిలర్ బత్తుల జయమ్మ, వెంకటాపురం సర్పంచ్ కల్లమ్మ యాదగిరి, ఆలేరు మండల కార్యదర్శి దుప్పటి వెంకటేష్, భువనగిరి మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, అనాజిపురం సర్పంచ్ సురేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లాడియా రాజు,ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి ఈర్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు

వారం రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి నల్లగొండ జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాల సమస్య

*** డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత**



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : నల్లగొండ నగర జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్య పరిష్కారం కోసం వచ్చే వారం రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని నల్లగొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు పున్న కైలాస నేత అన్నారు. టియుడబ్ల్యూ జె ఐజేయు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణ జర్నలిస్టుల స్థలాల కోసం చేపట్టిన రెండో రోజు దీక్షకు శనివారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజల కోసం జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించడానికి జిల్లా మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల తో కలిసి నల్లగొండ జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. జర్నలిస్టులు అడుగుతున్న ఇళ్లస్థలం న్యాయబద్ధమైనదని, ధర్మం ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం చేయాల్సిన బాధ్యత తాము చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు.మాజీ ఎమ్మెల్యే కంచర్ల మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే నల్లగొండ పట్టణ జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు,ప్రతి రిపోర్టర్ కు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం తరపున రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి , సీపీఎం పార్టీ నాయకులు దండంపెల్లి సత్తయ్య ,కేఈపిఎస్ జిల్లా నాయకుడు పాలడుగు నాగార్జున సంఘీభావం తెలిపారు.నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, యూనియన్ నాయకులు దోటి శ్రీనివాస్, మాధురి యాదగిరి, , జిల్లా యాదయ్య, ఆశ్వక్ అహ్మద్, అబ్బోజు మదనాచారి,పిట్టల రామకృష్ణ,వంగాల శ్రీనివాసరెడ్డి, కత్తుల యాదగిరి, చింత యాదగిరి,సయ్యద్,సోమ చంద్రశేఖర్, తెలగమల్ల దశరథ, ఉయ్యాల లింగయ్య గౌడ్, రమేష్, జాజాల కృష్ణ, రమేష్, చెనగోని గిరిప్రసాద్, మేకల వెంకటరెడ్డి, రెడ్డిపల్లి యాదగిరి, చేపూరి రవి, , సుధాకర్, వెంకన్న, సూరారపు రాంప్రసాద్, నగరా భాస్కర్, కంది సూర్యనారాయణ, అశోక్, గంగాధర వెంకటేశ్వర్లు, స్వామి, తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభించేందుకు అనువైన పాఠశాల భవనాలను గుర్తించాలీ

*** జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ కలెక్టరేట్ చాంబర్ లో కేంద్రీయ విద్యాలయ డిప్యూటీ కమిషనర్, సంతోష్ కుమార్ , అసిస్టెంట్ కమిషనర్ ఎ.ఎ. ఇజ్రాయల్, అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తో కలిసి సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుపై శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విద్యా వసతులను పెంచేందుకు క్రమంగా కొత్త విద్యాలయాలను మంజూరు చేస్తోంది అని ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేసిందని , మెదక్ జిల్లాలో నూతన కేంద్రీయ విద్యాలయ నెలకొల్పేందుకు హవేలీ ఘనపూర్ మండలంలో వై పి ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ పరిసర ప్రాంతాలలో 06 ఎకరాల స్థలాన్ని గుర్తించడం జరిగిందన్నారు. అందులో భాగంగా మెదక్ జిల్లాలో కేంద్రీయ విద్యాలయాన్ని తాత్కాలికంగా ప్రారంభించేందుకు అనువైన విద్యాలయ భవన సముదాయాలను గుర్తించాలని, గుర్తించిన వెంటనే కేంద్రీయ విద్యాలయం తాత్కాలికంగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని నూతన కేంద్రీయ విద్యాలయం నిర్మాణం పూర్తయిన వెంటనే తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయాన్ని నూతన భవనాల్లోకి తరలించే విధంగా భవిష్యత్తులో చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు మెదక్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయ నెలకొల్పడానికి భవనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, గణాంక అధికారి నవీన్, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపం వద్ద ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం



భువనగిరి,ప్రజాస్ఫూర్తి: బంజారాహిల్స్ 31వ వార్డులో స్నేహా యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ అన్నప్రసాదాన్ని కందుల నర్సిరెడ్డి ,కందుల లక్ష్మారెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్ , వార్డు సభ్యులు బానోత్ సంతోష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో స్నేహా యూత్ సభ్యులు గుండూరు రజనీకాంత్, గంగసాని నరేశ్, తోట విజయకుమార్, జోగు పురుషోత్తం, జటంగి సాయిగణేశ్, కాటం వినీత్ కుమార్, దడ్డి చరణ్, శ్రీరాం, హరిబాబు, కందుల లక్ష్మారెడ్డి, సైదులు, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.ప్రజలకు అన్నప్రసాదం అందిస్తూ సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన స్నేహా యూత్ సభ్యులను, అలాగే అన్నప్రసాదాన్ని అందించిన కందుల నర్సిరెడ్డి , కందుల లక్ష్మారెడ్డిని ఈ సందర్భంగా అభినందించారు.

చౌటుప్పల్ లో మెగా జాబ్ మేళా

*** ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్**

*** డాక్టర్ ఇరుగదిండ్ల భాస్కర్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం వివిఆర్ గార్డెన్స్ లో శనివారం ఇఎల్వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఇరుగుదిండ్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేళాకు 75కు పైగా కంపెనీలు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించగా 3వేలమంది అభ్యర్థులు హాజరయ్యారు. వివిధ ప్రైవేట్ సంస్థలు, కంపెనీల ప్రతినిధులు పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేశారు. 500మందికి పైగా అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఇఎల్వి ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఇఎల్వి భాస్కర్ మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఇఎల్ వి భాస్కర్ టీం తదితరులు పాల్గొన్నారు.

గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్లికార్జున పాఠశాల యజమాన్యం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డు రాంనగర్ కాలనీ అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని వద్ద మల్లికార్జున పాఠశాల యజమాన్యం శనివారం ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి గణనాథుని దర్శించుకున్నారు. ఎలాంటి విఘ్నాలు లేకుండా విద్యాబుద్ధులు రావాలని వినాయకుడిని కోరుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున పాఠశాల యజమాన్యం మారపెల్లి మల్లారెడ్డి, స్కూలుకు ఉత్తమ ఉపాధ్యాయురాలు లక్ష్మీదేవి, ఉపాధ్యాయ బృందం బాలగోని కవిత, రజిత, శృతి, అభ్యుదయ యూత్ అధ్యక్షుడు చెవగోని వెంకటేష్ గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్లెం నాగరాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి వర్కాల జయరాం గౌడ్, చెరుకు శ్రీనివాస్ గౌడ్, తొర్పునూరి రవి గౌడ్, ఉష్కాగుల వెంకటేష్ గౌడ్, తొర్పునూరి సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేలో జాప్యం వద్దు... వైద్యంలో నిర్లక్ష్యం వద్దు

- పీ హెచ్ సీ లో సమయం పాలన తప్పనిసరి
- ఇన్‌చార్జి కలెక్టర్ భాస్కర్‌రావు

భువనగిరి, ప్రజాస్ఫూర్తి: రీ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు సర్వే ప్రక్రియలో నాణ్యత,పారదర్శకత పాటించాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్వే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. శనివారం రాజపేట మండలం బసంతాపురం గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను ఆయన పరిశీలించారు. సర్వే పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు.

రైతులు సహకరించాలి

రీ సర్వే ప్రక్రియలో రైతులు చురుగ్గా పాల్గొని సర్వే సిబ్బందికి అవసరమైన సమాచారాన్ని అందించాలని కలెక్టర్ కోరారు. భూములకు సంబంధించిన వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. సర్వే పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ

అనంతరం రాజపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. తహసీల్దార్‌తో కలిసి పీహెచ్‌సీలోని వివిధ విభాగాలను పరిశీలించారు.ముందుగా అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించి వైద్యులు,సిబ్బంది హాజరు వివరాలను తెలుసుకున్నారు.విధులకు



సిబ్బంది సక్రమంగా హాజరవుతున్నారా.. వైద్యులు అందుబాటులో ఉంటున్నారా అనే అంశాలపై ఆరా తీశారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్.. వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలు, చికిత్స, మందుల లభ్యత తదితర అంశాలపై రోగుల నుంచి సమాచారం సేకరించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. సమయపాలన తప్పనిసరి వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని భాస్కర్‌రావు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు సకాలంలో వైద్యం అందేలా చూడాలన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగుల సమస్యలను ఓపికగా విని, వారికి అవసరమైన వైద్య సేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.కలెక్టర్ తో రాజపేట తహసీల్దార్ రవికిరణ్, సర్వేయర్ సత్యం,మండల ఆర్ఐ నరసింహులు,వైద్యాధికారి మోసెస్ రాజ్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పిఎసిఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ పదవి బాధ్యతల స్వీకరణ

- పర్సన్ ఇన్‌చార్జ్ చైర్మన్ గా ఈడ్డుల మస్తాన్ బాబు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీ పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. జిల్లా సాకారం అధికారి కే నాగార్జున ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఇన్‌చార్జ్ కమిటీ చైర్మన్ గా దండు మల్కాపురం గ్రామానికి చెందిన ఈడ్డుల మస్తాన్ బాబు, ఇంచార్జ్ కమిటీ సభ్యులుగా పర్నె శివారెడ్డి (లింగోజిగూడెం), బొబ్బిళ్ళ రాజేందర్(చౌటుప్పల్), సుర్కంటి లక్ష్మమ్మ (లింగారెడ్డిగూడెం), నల్ల నరేందర్ రెడ్డి (మందోళ్ళ గూడెం), జక్కిడి వెంకట్ రెడ్డి (పెద్ద కొండూరు), రావుల స్వామి (తంగడపల్లి), ఎర్ర పెంటయ్య (పీపల్ పహాడ్), పానుగోతు లచ్చిరాం (ఎనగంటి తండ), గుర్రం మనోహర్ రెడ్డి (దేవలమ్మ నాగారం), మల్కాపురం సుగుణమ్మ (దేవలమ్మ నాగారం), మేకల దేవేందర్ రెడ్డి (ఖైతపురం), బత్తుల శ్రీహరి (ధర్మోజి గూడెం)లతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, అసిస్టెంట్ రిజిస్టర్ కే సురేష్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అరకాలపల్లెలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి : చిగురుమామిడి మండలం అరకాలపల్లె గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో కొలువైన గణనాథునికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం రోజున గ్రామ మహిళలు ఒకే రంగు డ్రెస్ కోడ్ తో వచ్చి సామూహిక కుంకుమ పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన చేసి గ్రామం సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నారు. అనంతరం మహా అన్నదానం ఆధ్వర్యంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత చిట్యాల స్వాతి తిరుమలరెడ్డి, గ్రామ మహిళలు, యువకులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ ఫుడ్స్ కాలనీలో ఘనంగా కుంకుమ పూజలు



చెంగిచెర్ల,ప్రజాస్ఫూర్తి:వినాయక నవరాత్రి ఉత్సవల్లో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్లలో గల తెలంగాణ ఫుడ్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలలు పెద్ద ఎత్తున భక్తి శ్రద్ధ ల తో కుంకుమ పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాఘవేందర్ రెడ్డి, భుయాంకర్ సత్యనారాయణ, వీరవెల్లి శ్రీధర్, ఆచార్యులు నాగరాజు, దామోదర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జల్సాల కోసం దొంగతనాలు



ప్రజాస్ఫూర్తి ,జన్నారం: జల్సాల కోసం దొంగతనాలు చేస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేయగా మరొక వ్యక్తి పరారీలో ఉన్నట్లు జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..ధర్మారం గ్రామానికి చెందిన గడ్డి చంద్రశేఖర్ అనే వ్యక్తి సెంట్రింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.జల్సాలకు అలవాటు పడిన చంద్రశేఖర్ కు డబ్బులు సరిపోక ఈజీ మనీ కోసం దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు. దీంతో జన్నారంకు చెందిన ఆటో డ్రైవర్ ఎల్కపల్లి నరేశ్,పక్కనే ఉన్న మరొక డ్రైవర్ సంబరాజుల రాజశేఖర్ లకు చెందిన ఇరువురి ఆటోలను ఇంటి బయట పార్కు చేసి ఉండగా గత బుధవారం రోజున రాత్రి ఆటోల లోని బ్యాటరీలు చోరీ అయ్యాయి.మరుసటి రోజు ఉదయం గమనించిన బాధితులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఈ క్రమంలో చంద్రశేఖర్ జన్నారంలో బ్యాటరీలు అమ్ముతుండగా పోలీసులు వల పన్ని నిందితున్ని పట్టుకున్నారు. అతని వద్ద నుండి రెండు ఎక్సైడ్ కంపెనీ బ్యాటరీలు స్వాధీనం చేసుకున్నామని వాటి విలువ పదివేల రూపాయలు ఉంటుందని అలాగే నిందితున్ని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు. అలాగే మరొక నిందితుడు ఎరుకల అరుణ్ పరారీలో ఉన్నాడని అతని కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారని ఎస్సై వివరించారు.

మండలస్థాయి క్రీడల్లో రాణించిన ఎంజేపీ విద్యార్థులు

కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: మండల స్థాయిలో నిర్వహించిన పాఠశాలల స్థాయి క్రీడా పోటీలలో కూసుమంచి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థులు తమ ప్రతిభ చాటి అగ్రభాగంలో నిలిచారని ప్రిన్సిపాల్ పి మల్లయ్య తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...ఈనెల 17 , 18 తేదీలలో కూసుమంచి లోని జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఎస్.జి.ఎఫ్ మండల స్థాయి గేమ్స్ లో నాయకంగూడెం లోని,మహాత్మ జ్యోతి బాపులే కూసుమంచి పాఠశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్స్ గా నిలిచారన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలివ్వాలని ధర్నా

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ ఎం.వెంకటేశ్వర్లుపై సింగరేణి అధికారులు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఎటువంటి కాంట్రాక్టర్ పనులు ఇవ్వకుండా బ్లాక్ లిస్టులో పెట్టాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యరమేష్‌డిమాండ్‌చేశారు. కొత్తగూడెంలోని స్థానిక సివిల్ ఎస్ఈ కార్యాలయం వద్ద కార్మికులతోసింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా భూక్యరమేష్‌మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి లోడింగ్, అన్‌లోడింగ్‌లో పనిచేస్తున్న



సెంట్రల్ వర్క్‌షాప్ కార్మికులకు సెక్యూరిటీ కిట్‌లు ఇవ్వకుండా కాలయాపన చేశారన్నారు. గత నెలలోనే తన కాంట్రాక్ట్ ముగిసినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. కార్మికులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఎస్ఈ సరిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి సోమవారం సమస్య పరిష్కరిస్తామని, జీతాలు వేస్తామని చెప్పడంతో ధర్నాను విరమించారు. ఈ ధర్నాలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం జిల్లా నాయకులు సూర ఐలయ్య, సిఐటియు నాయకులు ఎన్.రమేష్, సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ నాయకులు గుగులోత్ సక్రం, చందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి సిఐటియు

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: గరిడేపల్లిలో ఆటో కార్మికుల జనరల్ బాడీ చంద్రయ్య అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమాన్నిదేశించి సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రవాణా రంగ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని అన్నారు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12000 ఇస్తామని మోటార్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని తెలిపింది మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం వలన ఆటో డ్రైవర్లకు జీవనోపాధి దెబ్బతిన్నది అని నష్టపోయిన డ్రైవర్లను ఆదుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి , రవాణా శాఖ



మంత్రి హామీ ఇచ్చారు రెండున్నర సంవత్సరాలైనా ప్రకటనలకే పరిమితమైనరని యాకూబ్ అన్నారు. మా లక్ష్మి పథకం వల్ల నష్టపోయిన ఆటో కార్మికులకు నెలకు 6000 చొప్పున చెల్లించాలని ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్లకు 10 లక్షల నష్టపరిచారు ఇవ్వాలని నిరంతరం ప్రజలకు సర్వీసు చేస్తున్న ఆటో కార్మికులకు ఆటో అడ్డలు ఏర్పాటు చేయాలని పట్టణ కేంద్రాలలో మండల కేంద్రాలలో ప్రభుత్వమే ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చంద్రయ్యప ముస్తఫా చారి కాసులు భద్రాచలం రవి హుస్సేను పోలిశెట్టి సైదులు పాండు నాయక్ రామ్ సైదులు పాల్గొన్నారు

పోషణ మాసంలో సమతుల్య ఆహారంపై అవగాహన

- చిరుధాన్యాలతో ఆరోగ్యం.. ప్రీస్కూల్ ఆటపాటలతో చిన్నారుల అభివృద్ధి

గరిడేపల్లి,ప్రజాస్ఫూర్తి: గరిడేపల్లి మండలంలోని న్యూ అప్పన్నపేట అంగన్వాడీ కేంద్రంలో సమతుల్య ఆహారం, చిరుధాన్యాల ప్రాధాన్యత, ప్రీస్కూల్ పిల్లల అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, తల్లిదండ్రులకు పోషకాహారంపై అవగాహన తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఇచ్చి వాటి గురించి అవగాహన కల్పించారు. రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలను భాగం చేసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య



ప్రయోజనాలను కార్యక్రమంలో వివరించారు. సమతుల్య ఆహారంలో అవసరమైన పోషక విలువలను అందించడంలో చిరుధాన్యాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పిల్లల ఎదుగుదలకు, శారీరక-మానసిక వికాసానికి పోషకాహారం ఎంతో అవసరమని వివరించారు.అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే ప్రీస్కూల్ కార్యకలాపాల ద్వారా చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన చేయడం, వారిలో సృజనాత్మకత, ఆలోచనా శక్తి, సామాజిక నైపుణ్యాలను పెంపొందించడం వంటి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహనకల్పించారు. ఆటలతో పాటు పాటలు, కథలు, వివిధ అభ్యాస కార్యక్రమాల ద్వారా పిల్లల్లో ఆసక్తిని పెంచే విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధరణి, గ్రామ సర్పంచ్ కవిత జానయ్య, ఉప సర్పంచ్ మాదార్, 9వ వార్డు సభ్యుడు పోటు సైదులు, ప్రధాన ఉపాధ్యాయులు పాపయ్య, ఉపాధ్యాయురాలు సుశీల, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, అశ్విని, హెల్పర్ కలమ్మ, గర్భిణులు, బాలింతలు, ప్రీస్కూల్ చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

: జిల్లా కలెక్టర్ అంకిత్

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాచలంలోని గోదావరి నదిలో వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా, శాంతియుతంగా, సురక్షితంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేపెట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం భద్రాచలం గోదావరి నది తీర ప్రాంతంలో నిమజ్జన ఘాట్‌ల వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనానికి లాంచీలు బారికేడ్‌లు, లైటింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ, తాగునీరు, వైద్య బృందాలు, గజ ఈతగాళ్లు వంటి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు వివరించారు. నదీ తీర ప్రాంతంలో ఎటువంటి అపశృతి జరగకుండా విస్తృతంగా, భద్రతతో కూడిన రక్షణ చర్యలు చేపట్టాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డీఎస్పీ అరుణ్ కుమార్‌లకు సూచించారు. 24, 25, 26వ తేదీల్లో జరిగే నిమజ్జనానికి పోలీస్, రెవెన్యూ, రవాణా, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, అటవీ, ఇరిగేషన్, దేవాదాయ, పంచాయతీ శాఖల అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వినాయక నిమజ్జనానికి భద్రాచలం రానున్నారని తెలిపారు. నిర్దేశించిన ప్రదేశాలలోనే వినాయక నిమజ్జనం చేయాలని, ప్రణాళికా బద్ధంగా పనిచేసేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పునఃనిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఉత్తర ద్వార దర్శనం, చిత్రకూట మండపం పరిసరాలను, గోశాల ప్రాంతం, అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మాడవీధులను, పరిసర ప్రాంత అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ, డీఎస్పీ అరుణ్ కుమార్, పంచాయతీ ఈఓ శ్రీనివాస్ రావు, దేవాలయ ఈవో దామోదర్ రావు, ఏంవీఐ సంగం వెంకట పుల్లయ్య, ఇరిగేషన్ ఏఈఈలు రవితేజ, గణేష్, ఐటీసీ ప్రతినిధులు చెంగల్ రావు, దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

కీతవారిగూడెం అంగన్వాడి సెంటర్–2లో పోషణ మాసం కార్యక్రమం



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం అంగన్వాడి సెంటర్-2లో పోషణ మాసం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా,పుట్టిన శిశువులకు తల్లిపాల ప్రాముఖ్యత, తల్లిపాలు అందించడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కీతవారిగూడెం ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ (ఐసీడిఎస్) అధికారులు, అంగన్వాడీ టీచర్ మల్లమ్మ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ సుష్మా ,ఎఎన్ఎం రాజకుమారి ఆశ వర్కర్లు రాంబాయి, సుధా ఈశ్వరమ్మ పలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇఎల్ వి భాస్కర్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డులోని రాంనగర్ యూత్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని వద్ద ఇఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఇఎల్ వి భాస్కర్ శనివారం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ ఆధ్వర్యంలో ఇఎల్ వి భాస్కర్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి బజార్ లో విఘ్నేశ్వరుని 18వ వార్షికోత్సవ వేడుకలు



సూర్యాపేట ,ప్రజాస్ఫూర్తి:శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కేబీ యూత్ ఆధ్వర్యంలో 18వ వార్షికోత్సవం సందర్భంగా 6వ రోజు శనివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కుమ్మరి బజార్‌లోని గణేష్ మండపం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ బి రు శైలేందర్,కేబీ యూత్ సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు, స్థానిక పెద్దలు, మహిళలు, యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కేబీ యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుణగంటి శ్రీనివాస్ (ట్రైసన్), విగ్రహ దాత బైరు వినయ్ గౌడ్,రెడ్డిపల్లి లింగయ్య, మహేత్ శ్రీనివాస్ సింగ్, కందుకూరి రమేష్, నామెపెల్లి నగేష్,ఉల్లి రాజు, శ్రీ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బైరోజు మహేష్, బైరోజు సురేష్, బైరోజు మహేష్,బూర సతీష్,రెడ్డిపల్లి శివ,రెడ్డిపల్లి వెంకటిష్,మద్దిబోయిన వెంకటేష్, గునగంటి సాయి,అనంతుల సాయి (కార్తీక్),కర్ణకంటి కర్ణాకర్,ఖమ్మంపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పండ్లను కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలి..?

పండ్లు మన ఆరోగ్యానికి ఎంత మంచివో మనందరికీ తెలుసు. డాక్టర్లు సైతం ఆహారంలో పండ్లను చేర్చుకోవాలని చెబుతారు. కానీ చాలా మంది పండ్లను కోసి కొన్ని గంటల తర్వాత తింటారు. అయితే కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. లేకపోతే అది మన శరీరం పై చెడు ప్రభావాన్ని చూపుతుంది.

పండ్లు మన శరీరానికి మంచివని అందరికీ తెలుసు. ప్రతిరోజు పండ్లను తినడం ఆరోగ్యానికి మంచిది. విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటివి పండ్లలో సమృద్ధిగా ఉంటాయి. పండ్లు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో పండ్లను చేర్చుకోవాలని వైద్యులు సూచిస్తారు. కొన్నిసార్లు మనం పండ్లను కోసి అలాగే ఉంచుతాం. ఆఫీసులు, ఏదైన ప్రయాణ సమయాల్లో కోసి తీసుకెళ్తుంటారు. కొంతమంది కోసి ఫ్రిజ్‌లో పెడతారు. కొన్ని గంటల తర్వాత వాటిని తింటారు. కానీ కోసిన పండ్లను ఎంతసేపట్లో తినాలి..? అవి ఎంతకాలం మంచిగా ఉంటాయి అనేది చాలా మందికి తెలియదు. ఇవి తెలుసుకోవడం చాలా ముఖ్యం.

పండ్లు తినడానికి సరైన సమయం ఏమిటి?

పండ్లను ఏ సమయంలో తిన్న మంచిదేనని నిపుణులు అంటున్నారు. అయితే కొన్నింటిని ఉదయం ఖాళీ కడుపుతో, మరికొన్నింటిని రాత్రి వేళలో తినకూడదని చెబుతారు. ఏదైనా సరే మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని అంటున్నారు.

కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలి..?

కోసిన వెంటనే పండ్లు చెడిపోవు. కానీ వాటిని ఎంత త్వరగా తింటే అంత మంచిది. నిజానికి కోసిన పండ్లలో ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుంది. వేసవి, వర్షాకాలం సూక్ష్మజీవుల పెరుగుదలకు ఉత్తమ సమయాలు. కోసిన పండ్ల వల్ల ఇన్ఫెక్షన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఎక్కువసేపు నిల్వ చేయకుండా వీలైనంత త్వరగా వాటిని తినాలి. పండ్లనుండి అన్నిపోషకాలను పొందడానికి వాటిని కోసిన అరగంటలోపు తినడం ఎల్లప్పుడూ మంచిదని అంటున్నారు.



ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలు శుభ్రం, ఆరోగ్యం

మన శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కిడ్నీలు మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. దీంతో శరీరంలో వ్యర్థాలు పేరుకు పోకుండా ఉంటాయి. ఆరోగ్యంగా ఉంటాము. అయితే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, దీర్ఘకాలిక వ్యాధులు, వాడే మందులు వంటి కారణాల వల్ల మన కిడ్నీల పనితీరు మందగిస్తుంది. దీంతో వ్యర్థాలను కిడ్నీలు సరిగ్గా బయటకు పంపలేకపోతాయి. దీని వల్ల దీర్ఘకాలంలో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇవి అనేక వ్యాధులను కలగజేస్తాయి. అందువల్ల కిడ్నీలను మనం ఆరోగ్యంగా ఉంచుకోవాలి. కిడ్నీలు ఎప్పటికప్పుడు వ్యర్థాలను బయటకు పంపిస్తూ శుభ్రంగా ఉండాలి. అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీని వల్ల ఇతర వ్యాధులు రాకుండా కూడా అడ్డుకోవచ్చు.

కొబ్బరినీళ్లు, యాపిల్ సైడర్ వెనిగర్..

కొబ్బరినీళ్లను రోజూ తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల శిరోజాలు, చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కిడ్నీ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. కిడ్నీలు శుభ్రంగా మారుతాయి. కొబ్బరినీళ్ల లో ఉండే ఎలక్ట్రోలైట్స్ కిడ్నీలను సురక్షితంగా ఉంచుతాయి. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగుతుంటే కిడ్నీలు క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఇది ఎంతగానో పనిచేస్తుంది. షుగర్, కొలెస్ట్రాల్ స్థాయిలను సైతం అదుపులో ఉంచుతుంది. ఇక కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచేందుకు గాను పలు పండ్లు కూడా సహాయం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, చెర్రీలు, యాపిల్స్, క్రాన్ బెర్రీలు, ద్రాక్ష, పైనాపిల్ వంటి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

ఈ ఆహారాలు కూడా అవసరమే..

అరటి పండ్లు, నారింజ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల కిడ్నీలు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కాలిఫ్లవర్, క్యాబేజీ, ఎరుపు రంగు క్యాప్సికం, ముల్లంగి వంటి కూరగాయలను తింటున్నా కూడా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కోడిగుడ్డు తెల్ల సొన, స్కిన్ లెస్ చికెన్, చేపలు, ఆలివ్ ఆయిల్, వెల్లుల్లి, ఉల్లిపాయలు వంటి ఆహారాలను కూడా తీసుకోవచ్చు. అయితే కిడ్నీలు ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేందుకు గాను ఆహారంలో ఉప్పు తీసుకోవడం తగ్గించాలి. సోడియం తక్కువగా ఉండే ఆహారాలను తినాలి. మద్యం సేవించడం, పొగ తాగడం మానేయాలి. ఆకుకూరలు, కూరగాయలను, పండ్లను తినేందుకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. అలాగే రోజూ నీళ్లను తగిన మోతాదులో తాగాలి. ఇలా ఆహారపు అలవాట్లను పాటిస్తుంటే కిడ్నీలు శుభ్రంగా ఆరోగ్యంగా ఉంటాయి.

బీట్ రూట్, నిమ్మరసం..

మనం బీట్‌రూట్‌ను అప్పుడప్పుడు తింటుంటాం. కానీ బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో కచ్చితంగా భాగం చేసుకోవాలి. బీట్ రూట్‌లో పొటాషియం, నైట్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కిడ్నీలను శుభ్రం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ ఒక కప్పు బీట్ రూట్ ముక్కలను తింటుండాలి. లేదా ఒక కప్పు బీట్ రూట్ జ్యూస్‌ను అయినా తాగవచ్చు. దీని వల్ల కిడ్నీల ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి నిమ్మ రసం కూడా ఎంతగానో పనిచేస్తుంది. నిమ్మ రసంలో విటమిన్ సి ఉంటుంది. కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా రక్షిస్తుంది. అదేవిధంగా అల్లం రసం కూడా ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.



పొద్దునే ప్రొటీన్ ఫుడ్

పొద్దుననిద్ర లేచిన వేళా విశేషమే రోజంతటినీ నిర్ణయిస్తుంది. పొద్దునే మన టిఫిన్లలో ఇడ్లీ, పోహా, ఉప్మా, ఆలూ పరాఠా లాంటివి ప్రధానంగా ఉంటాయి. ఇవన్నీ కార్బోహైడ్రేట్లతో నిండి ఉంటాయి. కానీ ఆరోగ్యానికి అత్యవసర పోషకమైన ప్రొటీన్ ఉండదు. అయితే, ఉపాహారం నుంచే 20 గ్రాముల ప్రొటీన్ అందేలా చూసుకుంటే మంచిది. అలాగని ప్రొటీన్ పౌడర్ల మీద ఆధారపడకూడదు. ఆహారంలో కొన్ని చిన్న మార్పులు చేసుకుంటే సరిపోతుంది. పొద్దునే ఆరగించడానికి ప్రొటీన్లతో సమృద్ధమైన టిఫిన్లు కొన్నిటి గురించి తెలుసుకుందాం.

శరీర విధులు సాఫీగా సాగాలంటే ప్రొటీన్లు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవాలి. శరీర కణజాలం, కండరాలు, ఎముకలు, చర్మం, వెంట్రుకలు, గోళ్ల నిర్మాణంలో ప్రొటీన్లు కీలకంగా నిలుస్తాయి. ఎంజైముల విడుదలలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాదు ప్రొటీన్లు మన రోగ నిరోధక వ్యవస్థలో అంతర్భాగం. ప్రొటీన్లు తీసుకుంటూ తగినంత వ్యాయామం చేస్తే ఆరోగ్యకరమైన జీవితం సొంతమవుతుంది. ప్రొటీన్లు శరీరానికి మాత్రమే కాదు మెదడు పనితీరుకు కూడా అండగా నిలుస్తాయి.

పల్లీలు కూరగాయలతో క్వినోవా ఉప్మా

ఓ కప్పు క్వినోవాలో 8 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. దీనికి కూరగాయలు, కరివేపాకు, ఓ టేబుల్ స్పూన్ వేయించిన పల్లీలు, పచ్చి బఠాణీలు కలపాలి. ఉడికించిన శనగలతో సలాడ్ తీసుకుంటే మొత్తం 22 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి. ఒక్క క్వినోవా ఉప్మా, కూరగాయలు, పల్లీల నుంచే 17 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

శనగపిండి టోస్ట్, టోఫు బుర్జి

రెండు బ్రెడ్ పకోడీలు (శనగపిండితో చేసినవి) తీసుకోవాలి. దీనికి 75 గ్రాముల టోఫు బుర్జీ జతచేయాలి. టమాటాలు, పసుపు, జీలకర్ర కలపాలి. దీని ద్వారా 23 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

రాజ్మా పరాఠా, కప్ప పెరుగు

మామూలుగా రాజ్మా లంచ్‌కే అనుకుంటారు. కానీ ఓ కప్పు రాజ్మాను ఉడికించి ముద్దగా చేసుకోవాలి. దాన్ని పరాఠా స్టఫ్‌గా వాడుకోవాలి. ఇలా చేస్తే 15 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని పుదీనా, సైంధవ లవణం కలిపిన హంగ్ కర్డ్ (నీళ్లు తీసేసిన పెరుగు)లో అద్దుకుని తినేయాలి.

సత్తు పరాఠా, ఉడికించిన గుడ్డు, బటర్ మిల్క్


సత్తు అంటే వేసవి పానీయం మాత్రమే కాదు. 100 గ్రాముల సత్తులో 20 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. కాబట్టి, కొద్దిగా నెయ్యి వేసి సత్తు పరాఠా చేసుకోవాలి. తినే వాళ్లయితే దీంతోపాటు ఓ ఉడికించిన గుడ్డు తినాలి. గ్లాసెడు బటర్ మిల్క్ తాగాలి. రెండు మోస్తరు సత్తు పరాఠాల నుంచి 14 గ్రాములు, ఉడికించిన గుడ్డు నుంచి 6 గ్రాములు, బటర్‌మిల్క్ నుంచి 2 గ్రాములు.. మొత్తంగా 22 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

మూంగ్‌దాల్ చిల్లా పనీర్ ఫిల్లింగ్

ఒక్కో చిల్లా (దోశ లాంటిది)లో 5 6 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. వీటిలో నింపే 50 గ్రాముల తురిమిన పనీర్ నుంచి 9 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి. రెండు చిల్లాలను ఓ కప్పు పెరుగుతో లాగించేయాలి. పెరుగుతో లభించే 5 గ్రాములతో కలుపుకొని మొత్తం 26 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

మొలక పెసర్లు ఓట్స్ చీలా

ఇది కూడా దోశలా చేసుకునేదే. అరకప్పు ఓట్స్‌లో 5 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని ఓ కప్పు పెసర మొలకలతో కలిపితే మరో 14 గ్రాములు లభిస్తాయి. దీనికి కాస్త శనగపిండిని జోడిస్తే మరో 2 గ్రాములు మొత్తంగా 21 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి.



సమంత ఛాన్స్ కొట్టేసిందా!

చెన్నై బ్యూటీ శృతి హాసన్ ఓ హాలీవుడ్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సమంత చేయాల్సిన పాత్రలో కమల్ తనయ కనిపించబోతుంది. సమంత హీరోయిన్‌గా బాఫ్టా అవార్డు గ్రహీత ఫిలిప్ జాన్ దర్శకత్వంలో ది అరెంజ్‌మెంట్స్ ఆఫ్ లవ్ పేరుతో రెండేళ్ల క్రితం ఈ మూవీని అనౌన్స్ చేశారు. సమంత ఫస్ట్ హాలీవుడ్ మూవీ కావడంతో ప్రకటనతోనే తెలుగు ఆడియెన్స్‌లో ఈ సినిమా ఆసక్తిని రేకెత్తించింది. కానీ సమంత ప్రెగ్నెన్సీ కారణంగా షూటింగ్ మళ్లీ డైలమాలో పడింది. దీంతో ఆమె స్థానంలో శృతి హాసన్‌ను హీరోయిన్‌గా ఫైనల్ చేసినట్లు సమాచారం. ఈ సినిమాలో అను డిటెక్టివ్ గా ఈ బ్యూటీ కనిపించబోతుంది. తిమోరి ఎన్ మురారి రాసిన నవల ఆధారంగా ఈ మూవీ రూపొందుతోండగా ఇంగ్లీష్‌తో పాటు తమిళంలోనూ తెరకెక్కిస్తున్నారు.





ఎన్టీఆర్ ఈజ్ బ్యాక్

భుజం గాయం నుంచి కోలుకున్న యంగ్ టైగర్ ఎన్టీఆర్ తిరిగి డ్రాగన్ షూటింగ్‌ను మొదలుపెట్టబోతున్నారు. మరో రెండు వారాల్లో సెట్స్‌లో అడుగుపెట్టనున్నారు. గత మూడు నెలలుగా సినిమాలకు బ్రేక్ తీసుకున్న ఎన్టీఆర్ అక్టోబర్ ఫస్ట్ వీక్ నుంచి డ్రాగన్ చిత్రీకరణలో భాగం కాబోతున్నారు. హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో ఎన్టీఆర్, రుక్మిణి వసంత్‌లపై ఓ రొమాంటిక్ సాంగ్‌తో పాటు కొన్ని లవ్ సీన్స్‌ను షూట్ చేయబోతున్నట్లు సమాచారం. లవ్ ట్రాక్ సినిమాకు హైలైట్‌గా ఉండనుందని అంటున్నారు. నెక్స్ట్ షెడ్యూల్ నుంచి బ్రేక్ లేకుండా నాన్‌స్టాప్‌గా డ్రాగన్ షూటింగ్‌లో పాల్గొనాలని ఎన్టీఆర్ నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు. ఈ మూవీని 2027 జూన్ 11న రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.



ఓటీటీలోకి అగధ

కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటించిన తెలుగు హారర్ థ్రిల్లర్ మూవీ అగధ ఓటీటీలోకి వచ్చేస్తోంది. సెప్టెంబర్ 25 నుంచి జీ తెలుగులో స్ట్రీమింగ్ కాబోతుంది. రిలీజ్ డేట్‌ను వెల్లడించిన ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఓ పోస్టర్‌ను అభిమానులతో పంచుకుంది. కేరళ స్టోరీ 2 ఫేమ్ ఉల్కా గుప్తాతో పాటు శ్రవణ్ రెడ్డి, జోవిక విజయ్ కుమార్ కీలక పాత్రల్లో నటించారు. ఛత్తీస్‌ఘడ్‌లోని అడవుల్లో ఉన్న గుహ మిస్టరీని మహాదేవి ఎలా ఛేదించింది? ఆ గుహలో ఉన్న తంత్ర శక్తులతో దేవుడి అండతో ఆమె ఎలా పోరాడింది? మహిమతో మహాదేవికి ఉన్న సంబంధమేమిటన్నదే ఈ మూవీ కథ. ఎంఎస్‌రాజు దర్శకత్వం వహించిన ఈ హారర్ మూవీకి రాకేష్ వెంకటపురం, అరుళ్‌దేవ్ మ్యూజిక్ అందించారు.



హీరోగా యూట్యూబర్ ఎంట్రీ



తెలుగు యూట్యూబర్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ నిఖిల్ విజయేంద్ర సింహా హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. సంగీత్ పేరుతో ఓ మూవీ చేస్తున్నాడు. సంగీత్ మూవీ ఫస్ట్ సింగిల్‌ను శనివారం ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ రిలీజ్ చేశాడు. నీ వల్లే అనే పల్లవితో సాగిన ఈ పాటను విడుదల చేశారు. హీరోహీరోయిన్ల మధ్య ప్రేమను, వారి కెమిస్ట్రీని అందంగా ఆవిష్కరిస్తూ ఈ రొమాంటిక్ లవ్ డ్యూయెట్ సాంగ్‌ను చిత్రీకరించారు. సిద్ శ్రీరామ్ పాడిన ఈ పాటకు అచ్చు రాజమణి సంగీతం అందించగా విక్రమ్ శివ సాహిత్యం సమకూర్చారు. ఈ మూవీలో తేజు అశ్విని హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ డైరెక్టర్ సాధ్‌ఖాన్ దర్శకత్వం వహిస్తున్నారు. కాగా యూట్యూబ్‌లో సెలిబ్రిటీలతో ఇంటర్వ్యూలు, పాడ్‌కాస్ట్‌లతో నిఖిల్ ఫేమస్ అయ్యాడు.



నాకంత టైమ్ లేదు

ఎంఎస్ సుబ్బులక్ష్మి బయోపిక్‌లో రష్మిక మందన్నను ఎంపిక చేయడంపై ట్రోల్స్ వస్తున్నాయి. దిగ్గజ సింగర్ పాత్రకు రష్మిక రాంగ్ ఛాయిస్ అని కామెంట్లు పెడుతున్నారు. ఈ ట్రోల్స్‌పై నేషనల్ క్రష్ రియాక్ట్ అయ్యింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నేషనల్ క్రష్ మాట్లాడింది. "సోషల్ మీడియా యుగంలో విమర్శలు సహజం. ఎంత ఉత్తమంగా నటించినా ఏదో ఒక రూపంలో ట్రోల్స్ ఎదురవుతూ నే ఉంటాయి. అందుకే వాటిని పట్టించుకోవడం మానేశా. నాపై నమ్మకంతో దర్శకులు అప్పగించిన పాత్రలకు న్యాయం చేయడానికే ప్రయత్నిస్తా. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి కామెంట్‌కు రిప్లై ఇచ్చే టైమ్ నాకు లేదు. వాటి ప్రభావం నా వ్యక్తిగత జీవితం, సినిమాలపై అస్సలు పడనివ్వను. విమర్శించే వారికి నా నటనతోనే సమాధానం చెప్పడానికి ప్రయత్నిస్తా" అని రష్మిక మందన్న అన్నది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.